10.01_Thur-Tharanam 1-8.qxd 09-01-2024 20:50 Page 1



కె.వి.ఎస్.ఎమ్. రఘునాథ్
ఆశీస్సులతో

www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**బుధవారం** జనవరి 10,2024

శ్రీ శోభకృత్ నామ సంవత్సరందక్షిణాయనం - హేమంత ఋతువుమార్గశిర మాసం - బహళ పక్షంతిథి:చతుర్దశి రా7.38 వరకువారం:బుధవారం (సౌమ్యవాసరే)నక్షత్రం:మూల రా7.35 వరకు యోగం:ధృవం రా9.43 వరకుకరణం:భద్ర ఉ8.09 వరకు తదుపరి శకుని రా7.38 వరకువర్జ్యం:సా6.01 - 7.35 తె 53 - 6.26దుర్ముహూర్తము:ఉ11.45 -2.30అమృతకాలం:మ1.16 - .51రాహుకాలం:మ12.00 -.30యమగండ/కేతుకాలం: ఉ7.30 - 9.00సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 112 వైఎస్ఆర్/కడప బుధవారం 10 జనవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 112 YSR/KADAPA Wednesday, 10 January 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# షేక్ హసీనాకు ప్రధాని మోదీ ఫోన్ చారిత్రక విజయానికి అభినందన



దిల్లీ: జనవరి 09 (తరణం బ్యూరో) బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో వరుసగా నాలుగోసారి చారిత్రక విజయం సాధించిన షేక్ హసీనాకు భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేసి అభినందించారు.ఈ విషయాన్ని ఆయనే స్వయంగా 'ఎక్స్'వేదికగా వెల్లడించారు. " బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాకు ఫోన్ చేసి మాట్లాడాను. పార్లమెంటరీ ఎన్నికల్లో నాలుగోసారి విజయం సాధించినందుకు అభినందనలు తెలిపాను. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించుకున్న బంగ్లాదేశ్ ప్రజలనూ అభినందించాను. బంగ్లాదేశ్‌తో శాశ్వత, ప్రజా కేంద్రీకృత భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేసేందుకు మేం కట్టుబడి ఉన్నాం" అని మోదీ పేర్కొన్నారు. మరోవైపు, ఈ ఉదయమే ఢాకాలో షేక్ హసీనాను భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మ కలిసి మన దేశం తరఫున ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. మరోవైపు, ఎన్నికల్లో విజయం సాధించిన షేక్ హసీనాకు కాంగ్రెస్ పార్టీ అభినందనలు తెలిపింది. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 'ఎక్స్'వేదికగా ట్వీట్ చేశారు. కాంగ్రెస్ తరఫున అవామీ లీగ్, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాకు అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. భారత్, బంగ్లాదేశ్‌లు నాగరికత, సంస్కృతిపరంగా, సామాజికంగా, ఆర్థికంగా ముడిపడి ఉన్నాయని.. 1971లో విముక్తి కోసం జరిగిన పోరాటంతో ఇరు దేశాల మధ్య బంధం బలపడిందని గుర్తు చేసుకున్నారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం షేక్ హసీనాకు అభినందనలు తెలిపారు. " గెలుపు గెలుపే. షేక్ హసీనా, ఆమె కుటుంబ సభ్యులు, అవామీ లీగ్ పార్టీకి నా అభినందనలు తెలుపుతున్నా. వారు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా" అని పేర్కొన్నారు. మొత్తం 300 సీట్లకు గాను 299 స్థానాలకు ఆదివారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో హసీనా నేతృత్వంలోని అధికార అవామీ లీగ్ 223 సీట్లు గెలుచుకొని విజయ ఢంకా మోగించింది. అయితే, ప్రధాన ప్రతిపక్షం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీతో పాటు కొన్ని పార్టీలు ఈ ఎన్నికల్ని బహిష్కరించాయి. జాతీయ పార్టీ అభ్యర్థులకు 11 సీట్లుబీ మిగతా స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు, అధికార పార్టీపై తిరుగుబాటు చేసిన అభ్యర్థులు విజయం సాధించారు.

# తమిళనాడు డిప్యూటీ సీఎంగా ఉదయనిధి స్టాలిన్



చెన్నై: జనవరి 09 (తరణం బ్యూరో) డీఎంకే నేత, క్రీడా శాఖా మంత్రి ఉదయనిధి స్టాలిన్‌ను తమిళనాడు ఉపముఖ్యమంత్రిగా చేయనున్నారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఫిబ్రవరిలో స్టాలిన్ విదేశీ పర్యటనకు వెళ్లే క్రమంలో ఉదయనిధిని డిప్యూటీ సీఎం హోదాలో ఉంచనున్నారని డీఎంకే వర్గాలు తెలిపాయి.జనవరి 21న సేలంలో జరగనున్న పార్టీ యూత్ వింగ్ సమావేశం తర్వాత దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఉదయనిధిని డిప్యూటీ సీఎంగా చేసేది ముఖ్యమంత్రి మాత్రమేనని డీఎంకే ఆర్గనైజేషనల్ సెక్రటరీ ఎళంగోవన్ అన్నారు. ఉదయనిధిని డిప్యూటీ సీఎంగా చేయనున్నారనే విషయం తనకు తెలియదని చెప్పారు. అయినప్పటికీ ఉదయనిధి పార్టీలో చాలా చురుకుగా ఉంటారు.. డిప్యూటీ సీఎం హోదా ఇవ్వడంలో ఎలాంటి తప్పులేదని చెప్పారు. ఈ అంశంపై ఉదయనిధిని ప్రశ్నించగా.. ఆయన పుకారుగా పేర్కొన్నారు. ఉదయనిధిని ఉపముఖ్యమంత్రిగా చేస్తున్నారనే వార్తలపై అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం(ఏఐఏడీఎంకే) విమర్శించింది. ఉదయనిధికి ఎన్నికల్లో టికెట్ ఇచ్చారు.. ఆ తర్వాత మంత్రిగా అవకాశం ఇచ్చారు. ఇప్పుడు ఏకంగా ఉపముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారు. 2026లో ఉదయనిధిని ముఖ్యమంత్రిని కూడా చేయాలనుకుంటారు. డీఎంకేలో పరివార్ వాదానికే ప్రాధాన్యం ఉందని, ప్రజాస్వామ్యం లేదని ఏఐఏడీఎంకే నేతలు విమర్శించారు.

# కనీసం 12 సీట్లలో గెలుపే టార్గెట్ నేతలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం



హైదరాబాద్: జనవరి 09 (తరణం బ్యూరో) అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ ఓట్లు సాధించేలా కృషి చేయాలని పార్టీ నేతలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు కనీసం 12 స్థానాలకు తగ్గకుండా గెలిచేలా కార్యాచరణతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు ఉమ్మడి జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు, ఎమ్మెల్యేలతో ఎంసీహెచ్ఆర్‌డీలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాల నేతలతో భేటీ అయిన సీఎం.. తాజా పరిస్థితులపై సమీక్షించారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. జనవరి 26వ తేదీ తరువాత జిల్లాల పర్యటనకు వెళ్లనున్నట్లు చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో తొలి సభ ఉంటుందన్నారు. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఇంద్రవెల్లిలో జరిగిన తొలి సభలో పాల్గొన్నట్లు సీఎం గుర్తు చేశారు. ఇదే మాదిరిగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలి సభ మళ్లీ ఇంద్రవెల్లిలోనే నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అక్కడ అమరుల స్మారక స్మృతి వనం శంకుస్థాపన కోసం ఏర్పాట్లు చేయాలని ఆదిలాబాద్ నేతలకు ఆయన సూచించారు. ఇంద్రవెల్లిలోని అమరుల కుటుంబాలను గుర్తించి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధి బాధ్యతలు ఉమ్మడి జిల్లాల ఇంఛార్జి మంత్రులు తీసుకుంటారని సీఎం తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిలో అందరూ భాగస్వాములేనన్నారు. తాను గత ప్రభుత్వ హయాంలోని ముఖ్యమంత్రిలా కాదని.. జనవరి 26వ తేదీ తరువాత ఎమ్మెల్యేలందరికీ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. వారానికి మూడు రోజులు సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు సచివాలయంలో ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉండనున్నట్లు చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని నేతలకు సీఎం సూచించారు

# ఏపీలో కొనసాగుతున్న కేంద్ర ఎన్నికల సంఘం పర్యటన



అమరావతి : జనవరి 09 (తరణం బ్యూరో) రానున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా సవరణ, సన్నద్ధత వంటి అంశాలను పరిశీలించి తగు సూచనలు ఇవ్వడానికి కేంద్ర ఎన్నికల సంఘం బృందం మంగళవారం నుంచి రెండ్రోజుల పాటు రాష్ట్రంలో పర్యటిస్తోంది.కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్, కమిషనర్లు అనూప్‌చంద్ర పాండే, అరుణ్ గోయల్‌తో కూడిన ఉన్నతాధికారుల బృందం పర్యటిస్తున్నారు.ఈ రోజు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరుగనుంది. మధ్యాహ్నం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు ఆయా జిల్లాలకు సంబంధించి ఎస్ఎస్ఆర్-2024 కార్యకలాపాలు, ఎన్నికల సన్నద్ధత ప్రణాళికను సమీక్షించనున్నారు. ఓటర్ల జాబితాలో ఎటువంటి గందరగోళం లేకుండా పారదర్శకంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, వివిధ రాజకీయ పార్టీల నుంచి వచ్చిన 5.64 లక్షల పేర్లను అనర్హులుగా ఎన్నికల సంఘం తేల్చింది.అలాగే, రాష్ట్రంలో ఎన్నికల సన్నద్ధత కోసం తీసుకున్న చర్యలను జనవరి 10న ఉ.9.30 నుంచి 11 గంటల వరకు స్టేట్ పోలీస్ నోడల్ ఆఫీసర్‌తో కలిసి కేంద్ర ఎన్నికల అధికారులకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం.. కేంద్ర, రాష్ట్రాలకు చెందిన వివిధ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలకు చెందిన అధికారులతో సమావేశం ఉంటుందని.. అలాగే, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, వివిధ శాఖల కార్యదర్శులతో ఈసీఐ ఉన్నతాధికారులు సమావేశమవుతారన్నారు. ఆ తర్వాత.. సమావేశ వివరాలను కేంద్ర ఎన్నికల సంఘ అధికారులు 10వ తేదీ సా.4.30కు మీడియాకు వివరిస్తారని ముఖేష్ కుమార్ మీనా అన్నారు. సమావేశాలకు ఏర్పాట్లు పూర్తి.. ఇక ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024, ఎన్నికల సన్నద్ధత కార్యకలాపాలపై విజయవాడలో ఈనెల 9, 10 తేదీల్లో ఈసీఐ ఉన్నతస్థాయి సమావేశాలు జరగనున్నాయని.. విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎన్టీఆర్జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు తెలిపారు. ఏర్పాట్లను పరిశీలించేందుకు ముఖేష్ కుమార్ మీనాతో కలిసి కలెక్టర్ ఢిల్లీరావు విజయవాడ నోవాటెల్ కాన్ఫరెన్స్ హాల్‌ను పరిశీలించారు.

# పగిడ్యాల సహకార సంఘం పనితీరు భేష్

దిల్లీ: 'జనవరి 09 (తరణం బ్యూరో) ఏపీలోని నంద్యాల జిల్లా పగిడ్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) సభ్యులకు నా అభినందనలు.. మీరంతా వందేళ్లకు పైగా సహకార సంఘాన్ని కొనసాగించడం అభినందనీయం' అని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా ఆయన దేశవ్యాప్తంగా లబ్ధిదారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా పగిడ్యాల ప్యాక్స్ సభ్యుడు సయ్యద్ ఖాజా మొయిద్దీన్‌తో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ 1921లో ప్రారంభమైందని, 102 ఏళ్ల చరిత్ర ఉన్న సంఘానికి కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత వ్యవసాయ మౌలిక వసతుల నిధి కింద రూ.3.15 కోట్ల నాబార్డు రుణం అందినట్లు తెలిపారు. దాంతో 5 గోదాములు నిర్మించాలని నిర్ణయించగా, ఇప్పటికి మూడు పూర్తి చేశామని వెల్లడించారు. వీటిలో పంట ఉత్పత్తులను నిల్వ చేసే రైతులకు ఎలక్ట్రానిక్స్ వేర్‌హౌస్ నెగోషియబుల్ రసీదులు ఇస్తున్నట్లు వెల్లడించారు. తద్వారా వారు తక్కువ వడ్డీకే బ్యాంకుల నుంచి రుణాలు పొందగలుగుతున్నారని, మంచి ధర వచ్చేంతవరకూ వేచిచూసి వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకోగలుగుతున్నారని వివరించారు. మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈమండీ, ఈనామ్ ద్వారా పంటలను నేరుగా విక్రయిస్తున్నామని చెప్పారు. ప్రధాని స్పందిస్తూ సహకార సంఘం వందేళ్ల ఉత్సవాన్ని నిర్వహించారా? అని ప్రశ్నించారు. మొయిద్దీన్ బదులిస్తూ.. తమ సంఘంలో 5,600 మంది సభ్యులు ఉన్నారని, వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా చిన్న ఉత్సవం నిర్వహించామని వివరించారు.డ్రోన్లతో ఉచితంగా పిచికారీ గత పదేళ్లలో ప్రభుత్వం నుంచి మీకు అందిన ప్రయోజనాల ద్వారా రైతుల జీవితాల్లో ఎలాంటి మార్పు వచ్చిందని ప్రధాని అడిగిన ప్రశ్నకు మొయిద్దీన్ స్పందిస్తూ.. తాము సీఎస్‌సీ సెంటర్, కిసాన్ సమృద్ధి కేంద్రం నడుపుతూ రైతులకు పురుగు మందులు, విత్తనాలు అందజేస్తున్నట్లు చెప్పారు. నాబార్డ్ రుణం తీసుకుని, పొలాల్లో నీరు పెట్టడానికి అవసరమైన పైపులను రైతులకు బాడుగకు ఇస్తున్నట్లు తెలిపారు. గొర్రెలు, కోళ్లు, పాడిపశువుల పెంపకంతో పాటు ట్రాక్టర్ల కొనుగోలుకు రుణాలు అందిస్తున్నామని వెల్లడించారు. మీ పరిధిలో ఎఫ్‌పీఓలు ఏర్పాటయ్యాయా? అని ప్రధాని అడగ్గా.. అవునని మొయిద్దీన్ బదులిచ్చారు. తాము పంట ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి వినియోగదారులకు నేరుగా విక్రయిస్తున్నట్లు చెప్పారు. కిసాన్ సమృద్ధి యోజన కింద నానో యూరియా, నానో డీఏపీ విక్రయిస్తున్నామన్నారు. నానో యూరియా తీసుకున్న రైతులకు ఇఫ్కో నుంచి డ్రోన్ల ద్వారా ఉచితంగా పిచికారీ చేయిస్తున్నట్లు వివరించారు. రెండు లక్షల గోదాముల నిర్మాణంప్రధాని మాట్లాడుతూ టీ ఎంత తీయగా ఉన్నా.. రెండు చెంచాల చెక్కర వేసుకున్నట్లుగా, పంటకు బస్తాల కొద్దీ యూరియా వేసినా.. మళ్లీ నానో ఎరువులు చల్లుతున్నారని పేర్కొన్నారు. దీనివల్ల భూమాతకు మరింత నష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పై రెండింటిలో ఏదో ఒకటి ఉపయోగించాలి తప్పితే రెండూ వాడకూడదని సూచించారు. మొయిద్దీన్ స్పందిస్తూ.. ప్రతినెలా తాము ఇఫ్కో, వ్యవసాయ శాఖల ద్వారా సమావేశం ఏర్పాటుచేసి రైతులను జాగృతం చేస్తున్నట్లు తెలిపారు. ఏటా ఏప్రిల్, మే నెలల్లో భూసార పరీక్షలు నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తున్నట్లు వివరించారు. అగ్రి ఇన్‌ఫ్రా ఫండ్‌ను సద్వినియోగం చేసుకున్నందుకు ప్రధాని అభినందనలు తెలిపారు. సహకార రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా రెండు లక్షల గోదాములు నిర్మిస్తున్నట్లు ప్రధాని వివరించారు.



నంద్యాల జిల్లా పగిడ్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులతో మాట్లాడుతున్న ప్రధాని నరేంద్రమోదీ

# ఉత్తరఖండ్‌లో క్లోరిన్ గ్యాస్ లీక్.. తప్పిన ఘోర ప్రమాదం

డెహ్రాడూన్: జనవరి 09 (తరణం బ్యూరో)క్లోరిన్ గ్యాస్ లీకైన ఘటన ఉత్తరఖండ్‌లో చోటు చేసుకుంది. డెహ్రాడూన్‌కు సమీపంలోని ప్రేమ్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఝంఝ్రా ప్రాంతంలో ఓ ఖాళీ ఇంట్లో క్లోరిన్ సిలిండర్ల నుంచి గ్యాస్ లీకైందిమంగళవారం ఉదయం చోటుకున్న ఈ ఘటనతో సమీపంలో ఉన్న పలు నివాసాల్లోని ప్రజలు తీవ్రమైన శ్వాస ఇబ్బందలను ఎదుర్కొన్నారు. ఒక్కసారిగా ఆ ప్రాంతంలో ఆందోళనకర పరిస్థితులు ఏర్పాడ్డాయి. అక్కడ నివసించే పలు కుంటుంబాలను పోలీసులు, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సురక్షిత ప్రాంతానికి తరలించాయి.ఈ ఘటనపై సాహాస్‌పూర్ ఎమ్మెల్యే సహదేవ్ సింగ్ స్పదిస్తూ... 7 క్లోరిన్ సిలిండర్లు ఖాళీగా ఉన్న ఇంట్లో నిల్వ ఉన్నాయని తెలిపారు. సిలిండర్ల నుంచి క్లోరిన్ లీకేజీ వల్ల ప్రమాదాకర పరిస్థితులు చోటు చేసుకున్నాయని అన్నారు. అయితే సమాచారం అందిన వెంటనే పోలీసులు, ఎన్‌డీఆర్ఎస్ బృందాలు తీసుకున్న చర్యలు వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని అన్నారు

10.01_Thur-Tharanam 1-8.qxd 09-01-2024 20:50 Page 2



# సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరది



(అనకాపల్లి.జనవరి 09, తరణం ప్రతినిధి)భారతదేశ యొక్క సనాతన ఋషి సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై నా ఉందని “సమరసత సేవా ఫౌండేషన్” ఎలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు అన్నారు,మంగళవారం రాంబిల్లి మండల గోకివాడ రామాలయం లో “సమరతా సేవ ఫౌండేషన్ “గ్రామ ధార్మిక ధర్మ రక్షా సమితి సమావేశం జరిగింది ఈ సమావేశంలో రామనామం యొక్క గొప్పతనం తెలియజేస్తూ, నేడు జీవన విధానంలో రామాయణం గాధ సంసార జీవితంలో ఏ విధంగా తోడ్పడుతుందో తెలియచెప్పారు,వారం వారం భజన ప్రతీ పౌర్ణమి కి సామూహిక హారతి,ఏకాదశి కి నగర సంకీర్తన తప్పకుండా జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో “సమరసతా సేవ ఫౌండేషన్ “ఎలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు,మండల మహిళా కన్వీనర్ కె.ఉమా వరలక్ష్మి ,ఎన్ వెంకట సూరి మాస్టార్ ,ఎ బాబ్జి,ఎస్ సూరిబాబు, పి శ్రీనివాసరావు ఎన్ నాగేశ్వరరావు ఎస్ నాగేశ్వరరావు,పి వెంకటసూరి పి శ్రీను డి శేషు ఎస్ రాము డి శ్రీను ఎస్ సత్యమ్మ ఎన్ మెరుపులమ్మతదితరులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీని తలపిస్తున్న జగన్మోహన్ రెడ్డి పాలన

**-ప్రజాస్వామ్యహక్కులనుఖూనీచేస్తున్న రాష్ట్రప్రభుత్వం.**

**-డీఎస్సీ విడుదలచేయమంటే అరెస్టుచేస్తారా.**

**-డి వై ఎఫ్ ఐ నగరకార్యదర్శి డిఎం ఓబులేసు.**



కడప, చిన్న చౌక్, జనవరి-09-(తరణం విలేఖరి)-ఎమర్జెన్సీని తలపిస్తున్న జగన్మోహన్ రెడ్డి పాలన ప్రజాస్వామ్య హక్కులను ఖూనీ చేస్తున్నదని,డీఎస్సీ విడుదల చేయమంటే అరెస్టులు చేస్తారా అని డి వై ఎఫ్ ఐ నగరకార్యదర్శి డిఎం ఓబులేసు మండిపడ్డారు. నిన్న సాయంత్రం 7గంటలకు పోలీసులు నోటీసుఇచ్చారని ఈ రోజుఉదయం 7గంటలకే ఇంటిదగ్గర తనను పోలీసులు అరెస్ట్ చేసి తాలూకా పోలీస్ స్టేషన్ కు తరలించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతనాలుగేళ్లుగా అదిగో డీఎస్సీ ఇదిగో డీఎస్సీ అంటు నిరుద్యోగులను నయవంచన చేసిందని, తక్షణమేమెగా డీఎస్సీ ప్రకటనచేయాలని లేనిపక్షంలో సీఎం క్యాంపుకార్యాలయం ముట్టడిచేస్తామని ఆయన తెలిపారు. డీఎస్సీ ప్రకటన చేయకపోగా పోరాడుతున్న నాయకత్వాన్ని అక్రమ అరెస్టుచేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో 1.88లక్షల ఉపాధ్యాయులు ఉండాల్సిన చోట కేవలం 1. 69లక్షలు మాత్రమే ఉన్నారని, దాదాపు 18,520 ఖాళీగా ఉన్నాయని ఇవే కాక ఈనెల చివరినాటికి మరో 5వేలమంది ఉపాధ్యాయులు రిటైర్డ్ అవుతున్నరని తెలిపారు. కేంద్రం చెబుతున్న లెక్కలప్రకారం 40వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం 117జీవో పేరుతో మరో 10వేల ఉపాధ్యాయ పోస్టులను రద్దుచేసిందని గుర్తుచేశారు. తెలుగు మీడియం తీసివేయడం వలన మరో 15 వేల ఉపాధ్యాయ పోస్టులను రద్దయ్యాయని ఆయన చెప్పారు. జగనన్న ప్రభుత్వం 2వేల పాఠశాలలు మూసివేసిందని, ఇప్పటికే రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు 9వేలు ఉన్నాయని ఇప్పుడు ప్రభుత్వం ఖాళీలులేవని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులులేక విద్యార్థులు డ్రాపౌట్ కావడం లేదా ప్రైవేటు స్కూళ్లలో జాయిన్ అవ్వడం జరుగుతున్నదని దాదాపు రెండేళ్లలో 6లక్షల మంది విద్యార్థులు ఇలా డ్రాపౌట్ అయ్యారని గుర్తుచేశారు. రాష్ట్రంలో దాదాపు 10 లక్షల మంది నిరుద్యోగులు డీఎస్సీ కోసం నాలుగేళ్లుగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. మోదీ ప్రభుత్వం తెచ్చిన నూతన విధానం 2020 రద్దుచేయాలని, దానిని రాష్ట్రంలో అమలు చేయడం సిగ్గుచేటన్నారు. తక్షణమే మెగా డీఎస్సీ ప్రకటించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్నికోరారు.ఉద్యమాలపై రాష్ట్రప్రభుత్వం ఉక్కుపాదం మోపితే శంకరగిరి మాన్యాలు తప్పవని హెచ్చరించారు

# అంగన్ వాడీల పై ఎస్మా ప్రయోగించటం అన్యాయమైనది

**సిపిఐ (యంయల్)రెడ్ స్టార్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డి హెచ్ రంగనాథం**



ఏలూరు జనవరి 09(తరణం ప్రతినిధి)ఏలూరు జిల్లా చింతలపూడి నియోజక వర్గం జంగారెడ్డిగూడెం పట్టణంలో అంగన్వాడి సమస్యలపై అంగన్వాడి వర్కర్స్ నిరాహార దీక్షలు 29వ రోజు నిరాహార దీక్ష కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు డిహెచ్ రంగనాథం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీలు కోరినటువంటి వేతనాలు పెంచకుండా వారిపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించి ఉద్యోగులను తొలగిస్తామని భయపెడుతున్న ఈ ప్రభుత్వానికి సమ్మె ద్వారానే వేతనాలను పెంచుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అంగన్ వాడీ కార్మికఉల న్యాయమైన కోరికలు తీర్చకుండా ఎస్మా చట్టం ప్రయోగించటం దుర్మార్గమైనదని ఆయన అన్నారు.ఈ కార్య క్రమంలో నవ్యాంధ్రప్రదేశ్ రైతు కూలిసంఘం జిల్లా సహాయ కార్యదర్శి కాళీ బాబు అంగన్వాడీ కార్యకర్తలు నాయకులు అంగన్వాడి వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానిమోడీ మతవిద్వేషం, నియంతృత్వమే ‘ వన్ నేషన్ - వన్ ఎలక్షన్’

**-ఎ పి సి సి మైనార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ అలీఖాన్ ధ్వజం.**



కడప, చిన్న చౌక్, జనవరి-09-(తరణం విలేఖరి)-భారతదేశంలో మతవిద్వేష పాలన సాగిస్తూ, నియంతలా కొనసాగుతున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన వన్ నేషన్ - వన్ ఎలక్షన్ హైలెవెల్ కమిటీ, భారతీయ జనతాపార్టీ ప్రభుత్వ ఫాసిస్టు విధానాలకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగపు ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీఖాన్ ధ్వజమెత్తారు. కడపలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సదరు హై లెవెల్ కమిటీ జనవరి 15వ తేదీలోగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ విధానం అమలుపై ప్రజల అభిప్రాయాలు తెలపాలని కోరడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. సదరు హైలెవెల్ కమిటీ ఏర్పాటు రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. రాజ్యాంగంప్రకారం కొత్తచట్టాలు చేయడానికి లేదా పాతచట్టాల సవరణకు లా కమిషన్ ఆఫ్ ఇండియాద్వారా మాత్రమే ప్రతిపాదనలు, ప్రజల అభిప్రాయాల స్వీకరణ, ఇతర అధికారిక వ్యవహారాలు పూర్తిచేయాల్సి ఉంటుందన్నారు. అలాగే రాష్ట్రాలకు, కేంద్రప్రభుత్వానికి ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న అంశంకూడా భారత ఎన్నికలసంఘం పరిధిలోకి వస్తుందన్నారు. ఈ విధంగా రాజ్యాంగంప్రకారం భారత ఎన్నికలసంఘం స్వతంత్రసంస్థ పరిధిలోని ఎన్నికలనిర్వహణ , ఇతర వ్యవహారాల్లో హై లెవెల్ కమిటీ, కేంద్ర ప్రభుత్వం జోక్యంచేసుకోలేదన్నారు. కాబట్టి బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన హై లెవెల్ కమిటీ రాజ్యాంగంప్రకారం చెల్లదన్నారు. మాజీరాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సదరుకమిటీ ఏకపక్షంగా ఏర్పాటు చేశారని ఆరోపించారు. భారతదేశ సమాజాన్ని హిందూ, ముస్లింలుగా విభజించి మతవిద్వేషాలు రెచ్చగొడుతూ తద్వారా అధికారంలోకి మరోసారి వచ్చేందుకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కీలుబొమ్మ అయిన భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ప్రధానిమోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అటకెక్కించి నియంతత్వ పరిపాలన కొనసాగిస్తోందని ఆరోపించారు. అందువల్ల ఈ దుర్మార్గ పాలననుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కాబట్టి భారతదేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలందరూ మూకుమ్మడిగా ఈ ప్రతిపాదనను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. లేనిపక్షంలో నరేంద్రమోడీ మతవిద్వేషం , నియంతృత్వం దేశంలోని ప్రజాస్వామ్యాన్ని సమాధిచేస్తుందని హెచ్చరించారు . రానున్న రాష్ట్ర శాసనసభ, లోక్సభ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీకి, నరేంద్రమోడీకి తగిన సమాధి కట్టాలని పిలుపునిచ్చారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం ప్రకారంగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ కు విరుద్ధమన్నారు. ప్రజలు శాంతియుతంగా భిన్నత్వంలో ఏకత్వంతోపాటు పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువలతో కూడిన సమాఖ్య విధానమే దేశానికి ఆదర్శమని ఆయన అన్నారు. కానీ బిజెపి ప్రభుత్వం ప్రజలసమాధులపై అధికారం నిర్మించడానికి ప్రయత్నిస్తుందని దుయ్యబట్టారు ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ రహమతుల్లాఖాన్, కాంగ్రెస్ పార్టీ 46, 47 డివిజన్ ఇన్చార్జీలు పఠాన్ ఫైరోస ఖాన, పఠాన్ షరీఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# మండలాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తా

**- పుట్టా సుధాకర్ యాదవ్**



బ్రహ్మంగారి మఠం, జనవరి 09(తరణం విలేఖరి) : మీ మండల వాసిని .... నాడు తెలుగుదేశం ప్రభుత్వంలో మండలంలో అనేక అభివృద్ధి పనులు చేశానని, రాబోయే ఎన్నికల్లో మీ మద్దతు నాకు తెలియజేయాలని ... మీ దీవెనలతో బ్రహ్మంగారి మఠం మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని టీటీడీ మాజీ చైర్మన్, మైదుకూరు తెదేపా ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మండలంలోని సోమిరెడ్డి పల్లె పంచాయతీలోని నరసన్న పల్లె గ్రామంలో జరిగిన బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొని తెదేపా మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ రానున్నది తెదేపా ప్రభుత్వమేనని రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యమన్నారు. అంతకుముందు పుట్టా సుధాకర్ యాదవ్ కు నరసన్న పల్లె గ్రామస్తులు దారంతా పూలు జల్లి, శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి వివేకానంద రెడ్డి , మిల్లు శ్రీను, నాగిపోగు గంగయ్య, బాలగాని నారాయణ, చెన్నుపల్లె జయరాంరెడ్డి, మల్లెపల్లె సర్పంచ్ భర్త చిలమల నారాయణ, పూజ శివ యాదవ్, పొడపాటి వెంకటేష్, సురేంద్ర, సన్నపూరి శ్రీను, రామయ్య తో సహా తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు , అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు మందులు పంపిణి.

**19 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక.**




మదనపల్లి జనవరి 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి ఆధ్వర్యంలో దిగువపల్లి సచివాలయం పరిధిలో బోయకొండ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వ హించడం జరిగిందని అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరం లో ఉచిత కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణి చేశారు. ఉచిత కంటి స్క్రీనింగ్ పరీక్షలకు 49 మంది హాజరయ్యారు. వీరిలో కంటిలో శుక్లం వున్న 19 మందిని గుర్తించి శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. అలాగే మరో 15 మందికి కంటి అద్దాలు అందజేశారు. మరో 9 మందికి కంటి జాగ్రతలపై వైద్యులు సూచనలు అందించారు. మదనపల్లె లయన్స్ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో జి. సోని, సర్పంచ్ కె. రమణ, కార్పొరేషన్ డైరెక్టర్ జి. గంగిరెడ్డి, ఎంపీటీసీ ల సహకారంతో ఏర్పాటు చేసిన శిబిరం లో డాక్టర్ టి. నివేదిత కంటి వైద్య నిపుణులు, మరియు లయన్స్ కంటి హాస్పిటల్ టెక్నీషియన్లు, సిబ్బంది పాల్గొని ఉచిత వైద్య సేవలు అందించారు. శస్త్రచికిత్సలకు ఎంపిక చేసిన వారికి మదనపల్లి లయన్స్ కంటి ఆసుపత్రి నందు క్యాట్రాక్ట్ సర్జరీలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎడిసిఎస్ మరియు పిఆర్ఓ లయన్ ఎడిసిఎస్ మరియు పిఆర్ఓ జి. గౌతమ్ రెడ్డి, లయన్స్ కంటి ఆసుపత్రి ఛైర్మెన్ లయన్ డాక్టర్ బోడిపాటి భాస్కర్ నాయుడు మరియు డైరెక్టర్లు, లయన్స్ కంటి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో పలు కుటుంబాలు చేరిక





బ్రహ్మంగారి మఠం, జనవరి 09(తరణం విలేఖరి) : రాబోవు ఎన్నికల్లో తెదేపా పార్టీ అధికారంలోకి వస్తుందని టీటీడీ మాజీ చైర్మన్, మైదుకూరు తెదేపా ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో బ్రహ్మంగారి మఠం మండలం సోమిరెడ్డి పల్లె గ్రామ పంచాయతీ నరసన్నపల్లె గ్రామానికి చెందిన చంద్రాయుడు, ఈశ్వరయ్య, పెద్ద గురవయ్య, మల్లి, చిన్న, నరసింహులు తో సహా 60 కుటుంబాలు మరియు తోగట సామాజిక వర్గానికి చెందిన బండి నారాయణ తో సహా 20 కుటుంబాలు తెదేపాలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ వివేకానందరెడ్డి, మిల్లు శ్రీను, నాగిపోగు గంగయ్య, బాలగాని నారాయణ, చెన్నుపల్లె జయరాం రెడ్డి, మల్లెపల్లె సర్పంచ్ భర్త చిలమల నారాయణ, పూజ శివ యాదవ్, రామ సుబ్బారెడ్డి, సురేంద్ర, రామయ్య, సన్నపూరి శ్రీను, పొడపాటి వెంకటేష్, ఈశ్వర్ రెడ్డి, కాజీపేట తెదేపా అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి, ఎంపీటీసీ చంద్ర భాస్కర్ రెడ్డి తో సహా తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బి. టి. ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చేరండి.

మదనపల్లె జనవరి 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :వంద సంవత్సరాల చరిత్ర గల బి. టి. ప్రభుత్వ కాలేజీలో చేరి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు పరచుకోండని కళాశాల అధ్యాపక బృందం పిలుపునిచ్చింది. కళాశాలకు చెందిన అధ్యాపకులు మంగళవారం అడ్మిషన్ క్యాంపైన్ - 2024 బాగంగా గుర్రంకొండ, కలిచర్ల, తంబళ్లపల్లెల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు వెళ్ళి అక్కడి విద్యార్థులను కలుసుకొని బి.టి. కళాశాలలో చేరమని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా అధ్యాపక బృందం మాట్లాడుతూ బి.టి. కాలేజీ ప్రస్తుతం పూర్తిగా ప్రభుత్వంలో విలీనం అయిపోయిందని, కళాశాలకు ప్రస్తుతం ప్రభుత్వ అధ్యాపకులు వచ్చి చేరారని పేర్కొన్నారు. కళాశాలలో ప్రభుత్వ ఉన్న కోర్సులు, హాస్టళ్లు, తరగతి గదులు, అధునాతనమైన ల్యాబులు, విశాలమైన క్రీడామైదానాలు, లక్ష పుస్తకాలతో అతిపెద్ద లైబ్రరీ, ఎన్.ఎస్.ఎస్., ఎన్.సి.సి, ఉద్యోగ నైపుణ్యాల శిక్షణ, మొదలైన సౌకర్యాల గురించి వివరించి చెప్పారు. బీటీ ప్రభుత్వ కాలేజీ యూనివర్సిటీగా కూడా ప్రకటింపబడిందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మదనపల్లి ప్రాంతంలోని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోగలరని పిలుపు నిచ్చారు. ఈ



క్యాంపెయిన్లో అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. యం. రాఘవ రెడ్డి, ఆంగ్ల అధ్యాపకులు డా. గన్నవరం శ్రీదేవి, బాటనీ అధ్యాపకులు డా. శైలజ, వైస్-ప్రిన్సిపల్ డా. దేరంగుల శ్రీనివాసులు, కెమిస్ట్రీ అధ్యాపకులు డా. జి. చిన్నారెడ్డి పాల్గొన్నారు.

# తెదేపా కార్యకర్త తిప్పన సూర్యనారాయణ ను పరామర్శించిన పుట్టా సుధాకర్ యాదవ్



బ్రహ్మంగారి మఠం, జనవరి 09(తరణం విలేఖరి) : బ్రహ్మంగారి మఠానికి వచ్చిన టీటీడీ మాజీ చైర్మన్, మైదుకూరు తెదేపా ఇన్చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ మండల కేంద్రంలోని కొత్తూరు గ్రామానికి వచ్చి తెదేపా కార్యకర్త తిప్పన సూర్య నారాయణ ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పలువురు చిన్నారులు పుట్టా సుధాకర్ యాదవ్ తో ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి వివేకానంద రెడ్డి, పూజ శివ యాదవ్, పట్టాభి, జయరాం తదితరులు పాల్గొన్నారు.

# విద్య ప్రతిఒక్కరికి అవసరం

**-అన్ని వర్గాలపిల్లలు విద్యావంతులు కావాలి.**

**-విద్యతోనే దేశం అభివృద్ధి.**

**-ముస్లిం మహిళాఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 193 జయంతి సందర్భంగా ఆప్ కి ఆవాజ్ రాష్ట్రకార్యదర్శి మక్బుల్ భాష.**

కడప, చిన్న చౌక్, జనవరి -09-(తరణం విలేఖరి)-విద్యఅనేది ప్రతిఒక్కరికి ఎంతో అవసరమని విద్యలేకపోతే దేశంలో అభివృద్ధి ఉండదని ఆప్ కి ఆవాజ్ రాష్ట్రకార్యదర్శి మక్బుల్ భాష అన్నారు. ఆప్ కి ఆవాజ్ ఆధ్వర్యంలో ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 193వ జయంతిసభ మంగళవారం ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యాలయంలో రాయలసీమ మహిళా సంఘం, ఆప్ కి ఆవాజ్ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభకు ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆరిఫ్ ఖాన్, మక్బూల్ భాష, రాయలసీమ మహిళా సంఘం జిల్లా నాయకులు తస్లీమ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా ఫాతిమా షేక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలేలకు ఆశ్రయంఇచ్చి ఆ ప్రాంతాల్లో ఉన్న పేద, బడుగు, బలహీనవర్గాల పిల్లలకు విద్య నేర్పించడంకోసం ఎంతో శ్రమించిన తుర్యక్తి ఫాతిమా షేక్ అని వారన్నారు. ఆధునిక భారతదేశంలో తొలి మహిళా ముస్లింఉపాధ్యాయురాలు ఫాతిమాషేక్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తించబడుతోంది, ఇది ఎనిమిదో తరగతి పాఠశాల పాఠ్యపుస్తకాలలో ఆమె రచనలను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టింది. ఇంతకుముందు మహారాష్ట్ర ప్రభుత్వంకూడా తన పాఠశాల పాఠ్యాంశాలకు ఫాతిమా షేక్ చేసిన కృషిపై సంక్షిప్త పాఠాన్ని ప్రవేశపెట్టింది అని వారు తెలిపారు. జనవరి 9, 1831లో జన్మించిన ఫాతిమా షేక్ 1848లో పూనాలోని తన నివాసంలో జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలేలకు ఆశ్రయం ఇచ్చినసంగతి తెలిసిందే. సుప్రసిద్ధ సంఘ సంస్కర్త దంపతులు కులవ్యవస్థకు వ్యతిరేకంగా ప్రచారంచేస్తూ




వారి కుటుంబాలచే రద్దుచేయబడ్డారు.పూలే దంపతులకు తన ఇంట్లో నివాసం ఉండేలాచేసింది ఫాతిమా షేక్. సింథియా ఫర్రార్ అనే అమెరికన్ మిషనరీ నిర్వహిస్తున్న ఇన్స్టిట్యూట్లో సావిత్రీబాయి పూలేతో కలిసి షేక్ తన ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టారు.ఆ తర్వాత పూలే దంపతులతోకలిసి ఆమె తన ఇంట్లోనే మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించింది. ఫాతిమా షేక్ 1851లో ముంబైలో సొంతంగా రెండు పాఠశాలలను స్థాపించి, పూలే నిర్వహిస్తున్న ఐదు పాఠశాలల్లో ఉపాధ్యాయినిగా బోధించారు. రాష్ట్ర ప్రభుత్వం జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలేలతో సమానంగా ఫాతిమా షేక్ కు అదే గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వం వీరి జయంతి, వర్ధంతులకు పాఠశాలల్లో వీరిగురించి ప్రత్యేకంగా వ్యాసరచన పోటీలను నిర్వహించాలని, దీనితోపాటు ప్రభుత్వం ఆరోజులను సెలవు దినాలుగా ప్రకటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్ కీ అవాజ్ నగర అధ్యక్షులు అబిద్ హుస్సేన్ మున్నా, ఆరిఫ్ చాంద్ బేగం, కరిమున్, సౌకతలి తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర .



కమలాపురం, జనవరి 9(తరణం విలేకరి) వికసిత్ బాల సంకల్పయాత్ర మంగళవారంలేటపల్లె గ్రామంలో నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమంలో భాగంగా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మలత మాట్లాడుతూ ఆత్మా ద్వారా రైతులకు పంటల సాగులో ఆధునిక పద్ధతుల గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు అలాగే కిసాన్ డ్రోన్స్ సబ్సిడీ ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులతో అందజేయడం జరుగుతుందని తెలిపారు . ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సాయి కిరణ్మయి మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రాలు రైతులకు ఏ విధంగా ఉపయోగకరమో తెలియజేశారు. కమలాపురం మండల వ్యవసాయ అధికారి ఏం సరస్వతి మాట్లాడుతూ మండలంలో నానో యురియా 110 లీటర్లు అందుబాటులో కలదు అలాగే యూరియా మరియు డిఏపి కూడా మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో కలదని తెలిపారు అలాగే ఈ రబీ సీజన్లో పంటలు సాగు చేస్తున్న రైతులు ఈ క్రాప్ బుకింగ్ మరియు ఈ కేవైసీ కూడా తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారులు శివశైలజ మరియు పద్మజ పొడదుర్తి వివిఏ వికాస్ కుమార్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొనడం జరిగినది.

# వసతిగృహ విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి

**-స్పందనలో సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతికి పిడిఎస్ యు ఫిర్యాదు.**

కడప, చిన్న చౌక్, జనవరి -09-(తరణం విలేఖరి)-రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న కాస్మోటిక్,మెస్ చార్జీలు పెంచాలని, అదేవిధంగా వసతిగృహాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) ఆధ్వర్యంలో సోమవారం స్పందనలో సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతికి ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా పిడియస్ యు జిల్లాకార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులాలు, మహాత్మ జ్యోతిరావు గురుకులాలలో చదువుతున్నటువంటి విద్యార్థుల కాస్మోటిక్,మెస్ చార్జీలు 5 నెలలు నుండి పెండింగ్ లో వున్నాయని, రాష్ట్రప్రభుత్వం తక్షణమే వాటిని విడుదల చేయాలని తెలిపారు. వసతి గృహ అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థులకు పరీక్షలు దగ్గరవుతున్న నేపథ్యంలో ఏఎస్ డబ్ల్యు మరియు ఏబిసి అధికారులు పర్యవేక్షణకోసం స్థానికంగా నివాసం ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని, అంబేద్కర్ గురుకులాలు మరియు మహాత్మా జ్యోతిరావు గురుకులాలలో పర్యవేక్షణ కరువవుతున్నదని, విద్యార్థులకు మెనూప్రకారం పెట్టడంలేదని, రైల్వేకొండాపురం బాలికల గురుకుల పాఠశాలలో స్వయానా ప్రిన్సిపాల్ భర్త అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని




మానసికంగా, లైంగికంగా వేధించారని, ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పటికి అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. ప్రస్తుతం వాతావరణ మార్పువల్ల జలుబు, దగ్గు, జ్వరాలబారిన పడకుండా వసతిగృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యు నగరఉపాధ్యక్షుడు అల్లా బకాష్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపట్నం సామాజిక యాత్ర



కడప జనవరి 9 (తరణం విలేకరి)విశాఖపట్నం బస్ యాత్రకు విశాఖపట్నం వచ్చిన మాజీ టీటీడీ చైర్మ న్, వై. వి .సుబ్బారెడ్డి,రాష్ట్ర ఐ టి .మంత్రి ,మేయర్, డెప్యూటీ సి.ఎం. ఎల్ .ఎ లను కలిసిన ధర్మాల వ్యాసశర్మ, కొయ్య వెంకట రమణారెడ్డి, వీసం నాగేశ్వరరావు,(యలమంచిలి),నక్కపల్లి రమేష్.ఉత్తర నియోజకవర్గం లోజరిగినర్యాలీ,బహిరంగ సభకు విచ్చేసిన ప్రముఖులను కలిసి ఎన్నికలు సమీపిస్తున్న వేళ మిగిలిపోయిన పనులను పూర్తి చేయాలని,ప్రతి ఒక్కరికిన్యాయం,అభివృద్ధి అందేలా చెయ్యమని , కె రమణారెడ్డి,డి వ్యాసశర్మ, వి నాగేశ్వరరావు, రమేష్ ప్రజాప్రతినిధులందరిని కోరడం జరిగింది.

# వీరాంజనేయు స్వామి గుడి వద్ద అన్నదానం

ఒంటిమిట్ట జనవరి 9 తరణం విలేఖరి కడప చెన్నై ప్రధాన రహదారిపై గల ఒంటిమిట్ట ఆంజనేయస్వామి గుడి వద్ద మంగళవారం రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త గంట నరహరి, గంట చైత్ర ల సహాయ సహకారంతో ఆంజనేయస్వామి గుడి వద్ద పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు చేతుల మీదుగా అన్న ప్రసాదాన్ని పేదలకు అందజేశారు. యాత్రికులు, నిరుపేదలు, యాజకులు, అనాధలకు ప్రముఖ వ్యాపారవేత్త గంట నరహరి, గంట చైత్ర ల సహకారంతో అన్నదానం నిర్వహించడం తమకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా బొబ్బిలి రాయుడు మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గ టిడిపి నాయకులు గంట నరహరి పేదలకు సహాయ సహకారాలు అందించడంలో ముందు ఉన్నారని అన్నారు. ఇందులో భాగంగానే ఒంటిమిట్ట చెరువు కట్ట పై వెలసిన వీరాంజనేయ స్వామి గుడి వద్ద అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారన్నారు ,ఇటీవలే రాజంపేట ప్రాంతంలో ఎంతోమంది పేదలను గుర్తించి వారికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించి ఆదుకున్న ఘనత ఆయనకే దక్కిందని అన్నారు, పేదల కోసం రాజంపేటలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేశారని అన్నారు. ప్రతి ఒక్కరికి తమ వంతు సహాయ సహకారాలను అందిస్తూ రాజుపేట నియోజకవర్గంలోని వాసులకు ఆపద్బాంధవుగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో



తెలుగుదేశం పార్టీ నాయకులు పసుపులేటి వెంకటరమణ,వీరాంజనేయ స్వామి అన్నదానం కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, హరికృష్ణ రాజు,శ్రీను, రవిశంకర్, రవికుమార్, చంద్రశేఖర్ రాజు, పోలిశెట్టి మధు, కల్లా ఎల్లయ్య, ఆయా పాట్టి వెంకటరమణ, టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య అక్షింతలు ఇంటింటికి



లక్కిరెడ్డిపల్లి,జనవరి, 9 తరణం విలేఖరి అయోధ్య అక్షింతలు ఇంటింటి కార్యక్రమం విద్యార్థులు పాల్గొన్నారు ఉమా మహేశ్వర్ నాయక్, గంగాధర్, సాంబ శివ,భార్గవ్ నాయక్, సాయి చరణ్,ఉపాధ్యాయులు : మూడే సూర్యుడు నాయక్, బండ పల్లి శ్రీనివాస, సాయి చరణ్ యాదవ్ మరియు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు

10.01_Thur-Tharanam 1-8.qxd 09-01-2024 20:50 Page 4



# ప్రజల సమస్యలు పరిష్కరించడమే ప్రజా దర్బారు లక్ష్యం

## వినతలు స్వీకరించిన ఎమ్మెల్యే వాసుపల్లి



(విశాఖపట్నం.జనవరి09, తరణం ప్రతినిధి)ప్రజల కష్టాలు తెలుసుకొని వారి సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా అహర్నిశలు పనిచేస్తున్నానని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు.మంగళవారం దొండపర్తి పరదేశమ్మ గుడి వద్ద 27,41,42 వార్డులకు సంబంధించి ప్రజా దర్బార్ నిర్వహించారు.ఈ మేరకు అధిక సంఖ్యలో వచ్చిన వినతలను ఎమ్మెల్యే వాసుపల్లి స్వీకరించారు.అక్కడకక్కడే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరానికి కృషి చేశారు.అలాగే కొత్తగా వచ్చిన పెన్షన్లను ఆయన చేతుల మీదగా కొంతమందికి అందజేశారు.ప్రజాదర్బార్లో సమస్యలతో పాటు వారి కష్టాలు పంచుకుంటూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి ఆర్థిక సహాయం అందజేస్తూ అండగా నిలుస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆదరణ,గణేష్ అన్న అని ఆప్యాయంగా పిలిచే జగనన్న ఆశీస్సులు మెండుగా ఉన్నాయని అదే తనని మళ్లీ ఎమ్మెల్యేగా చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్లు,మండల ప్రెసిడెంట్స్, వార్డ్ ప్రెసిడెంట్స్, క్లస్టర్ ఇంచార్జెస్, స్టేట్ డైరెక్టర్లు, స్టేట్ మరియు జిల్లా సీనియర్ నాయకులు,ఆలయ చైర్మన్లు, సచివాలయం కన్వీనర్స్, గృహశారదులు తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా బత్యాలని కలిసిన ముక్కా రూపానందరెడ్డి



రాజంపేట. జనవరి .9 (తరణం ప్రతినిధి) రాజంపేట పట్టణంలోని బత్యాల భవన్ లో మర్యాదపూర్వకంగా మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుదుని మర్యాదపూర్వకంగా కలిసి అతి త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరిపోతున్నట్లుగా తెలిపిన ప్రముఖ పారిశ్రామికవేత్త ముక్కా రూపానంద రెడ్డి.ఈ సందర్భంగా పార్టీలోకి వస్తున్నందుకు ముందుగా రూపానంద రెడ్డికి స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందజేసిన బత్తుల చంగల్ రాయుడు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం నేడు



(విశాఖపట్నం.జనవరి09, తరణం ప్రతినిధి)డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల 56వ వార్షికోత్సవం నేడు కృష్ణా కళాశాల ప్రాంగణంలో జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయ బాబు తెలియజేశారు,ఈ సందర్భంగా కళాశాల వార్షికోత్సవ గోడపత్రికను కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జయ,అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.శ్రావణ్ కుమార్, జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ పోల ఉమామహేశ్వరరావు , అధ్యాపకులు ఆవిష్కరించారు.కళాశాల వార్షికోత్సవానికి విశాఖపట్నం ఎంపీ శ్రీ ఎం.వి.వి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా ఏపీఐఐసీ డైరెక్టర్ ముల్లి అప్పారావు ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నారని ప్రిన్సిపల్ తెలియజేశారు.

# అంగన్వాడి కార్యకర్తలకు ఎన్ హెచ్ ఆర్ సి మద్దతు



రాజంపేట. జనవరి. 9 (తరణం ప్రతినిధి)గత 28 రోజులు గా అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు వారి న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె నిర్వహిస్తున్న కూడా ప్రభుత్వం నుండి ఎటువంటి హామీలు ఇవ్వక పోగా వారికి ఎస్మా చట్టం ఉపయోగిస్తామని వారిని బెదిరించడం సరైన పద్ధతి కాదని నేషనల్ హ్యూమన్ రైట్స్ సమస్త అన్నమయ్య జిల్లా అధ్యక్షులు విజయభాస్కర్ రాజు ,స్టేట్ లీగల్ అడ్వైజర్ లక్ష్మీనారాయణ, సెక్రటరీ అంజన రాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుకన్యలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ వారికి అండగా ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. మా సంస్థ తరపున మేము కూడా మీ యొక్క హక్కులపై మా సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. 28 రోజులుగా అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు సమ్మె చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం వారికి తగిన న్యాయం చేయాలని కోరారు.

# కడప కోర్టు ఆవరణంలో ఉన్న న్యాయసేవసదన్ నందు సమావేశము

కడప, జనవరి 9 (తరణం ప్రతినిధి )జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి- ఎస్ బాబా ఫక్రుద్దీన్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగము మరియు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మరియు పోలీస్ అధికారులతో కడప కోర్టు ఆవరణంలో ఉన్న న్యాయసేవసదన్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి, హైకోర్టు వారి ఆదేశానుసారముగా స్టేట్ ప్లాన్ అఫ్ యాక్షన్ అండ్ క్యాలెండర్ ఆఫ్ ఆక్టివిటీస్ లో భాగంగా "తప్పిపోయిన మరియు గుర్తించబడని పిల్లల కేసులను సమీక్షించడానికి మరియు వారిని గుర్తించడానికి అవసరమైన చర్యలు మరియు వారి కుటుంబంతో వారిని తిరిగి కలపడం మొదలగు అంశాల పట్ల" సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ పోలీస్ స్టేషన్లో పెండింగ్ ఉన్న కేసు వివరాలను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారు పాల్గొన్నారు.



# మార్షల్ ఆర్ట్స్ లో చిచ్చరపిడుగు

## టైక్వాండోలో దూసుకుపోతున్న రేశ్వంత్ రాజు



రాజంపేట.జనవరి.9 (తరణం ప్రతినిధి)నేటి యువత, విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలోనూ రాణిస్తూ తమ ప్రతిభ చాటుకుంటున్నారు. ఆధునిక పోటీ ప్రపంచంలో చదువు ఒక్కటే సరిపోదని, ఇతర కళలు, క్రీడల్లోను రాణించినప్పుడే తమ పిల్లలు సర్వతోముఖాభివృద్ధి చెందుతారని తల్లిదండ్రులు కూడా ఆలోచిస్తున్నారు. అదే కోవకు చెందిన రాజంపేట పట్టణంలోని విద్యుత్ నగర్ లో నివాసం ఉంటున్న పద్మావతమ్మ, చంద్రశేఖర్ రాజుల కుమారుడు రేశ్వంత్ రాజు స్థానిక రెయిన్బో పాఠశాలలో ఆరవ తరగతి చదువుతూ ఒలంపిక్ యుద్ధ క్రీడ అయిన టైక్వాండోలో రాణిస్తూ తన ప్రతిభను చాటుకుంటున్నాడు. మాస్టర్ బి.సునీల్ స్థాపించిన ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నందు గత ఏడాదిగా శిక్షణ పొందుతూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని పతకాలు సాధిస్తున్నాడు. విశేష నైపుణ్యం కనబరిచి ప్రత్యర్థులను మట్టి కరిపిస్తున్నాడు. 2023 అక్టోబర్ 29వ తేదీన కాకినాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించాడు. అలాగే, గత ఏడాది డిసెంబర్ 9 మరియు 10వ తేదీలలో బెంగళూరులో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొని రజక పతకం సాధించాడు. ఇదే కాక డివిజన్, జిల్లా స్థాయి పోటీలలో పలుమార్లు పతకాలు సాధించి ఎందరో పిల్లలకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే లక్ష్యతల్లిదండ్రుల ప్రోత్సాహం, మాస్టర్ సహకారంతో మరింత కఠోర శిక్షణ పొంది అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే నా ప్రధాన లక్ష్యం. మార్షల్ ఆర్ట్స్ సాధన వలన నా శరీరం తేలిక అవడంతో పాటు, చదువులోనూ సక్రమమైన ఏకాగ్రత కుదిరి రాణించ గలుగుతున్నాను.

# బూదనం టోల్ ప్లాజా వద్ద 19 లక్షలు నగదు స్వాధీనం..

డి.ఎస్.పి సూర్యనారాయణ రెడ్డి..నెల్లూరు జనవరి 9(తరణం బ్యూరో )ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న లక్షలాది రూపాయలను స్వాధీనం చేసుకోవడంతోపాటు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని డి.ఎస్పీ సూర్యనారాయణ రెడ్డి వెల్లడించారు.చిల్లకూరులోని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. విజయవాడ నుండి తిరుపతికి ఆర్టీసీ బస్సులో 19లక్షల రూపాయల నగదును శ్రీరంగం అరవింద క్రిష్ణ అనే వ్యక్తి తీసుకెళుతున్నారు..ఈ క్రమంలో భాగంగా చిల్లకూరు మండలంలోని బూదనం టోల్ ప్లాజావద్ద ఎస్ఐ అంజిరెడ్డి సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహిస్తున్నారు.దీంతో ఆర్టీసీ బస్సులో తరలిస్తున్న నగదును వారు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.అనంతరం చిల్లకూరు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో డీ.ఎస్పీ సూర్యనారాయణ రెడ్డి పట్టుకున్న నగదును మీడియా ముందు ప్రవేశ పెట్టారు.ఈ సందర్భంగా డీ.ఎస్పీ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ...ఎలాంటి కాగితాలు లేకుండా 19లక్షల నగదును తరలిస్తుండడాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు.ఎస్పీ ఆదేశాల మేరకు తనిఖీలు చేస్తుండగా నగదును గుర్తించడం జరిగిందని తెలిపారు.పట్టుబడ్డ



నగదును ఇన్ కం టాక్స్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళి ఆ తరువాత కోర్టుకు అప్పచెబుతామని ఆయన వివరించారు.ఈ సమావేశంలో గ్రామీణ సీఐ వేణుగోపాల్ రెడ్డి,ఎస్ఐ అంజిరెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలు సత్సంబంధాలు నెలకొల్పోతాయి

## ఎంపీటీసీ శేఖర్ రెడ్డి

రాజంపేట.జనవరి.9 (తరణం ప్రతినిధి) క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ప్రసాదించడంతోపాటు వివిధ ప్రాంతాల మధ్యన సత్సంబంధాలు నెలకొల్పుతాయని ఊటుకూరు ఎంపీటీసీ నాగ చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ఆడుదాం ఆంధ్ర" క్రీడా ఉత్సవంలో భాగంగా ఊటుకూరు పంచాయతీ పరిధిలో వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ క్రీడా జట్లు విశేష ప్రతిభ కనబరచి మండల స్థాయికి ఎంపికైన సందర్భంగా ఊటుకూరు సచివాలయం నందు పంచాయతీ కార్యదర్శి వెంకట శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీటీసీ లు నాగ చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాసరాజు, సర్పంచ్ పల్లెపాగు ఈశ్వరయ్య పాల్గొని క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ ఊటుకూరు గ్రామ పంచాయతీ యువత క్రీడలతో పాటు అన్ని రంగాలలోనూ రాణించి దేశం గర్వించే అత్యుత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమం ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి దేశానికి పరిచయం చేయాలన్న సత్సంకల్పంతో "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని తెలిపారు. క్రీడల ద్వారా ఆరోగ్యము, మానసిక వికాసంతో పాటు



ఉపాధి కూడా లభిస్తుందని.. గ్రామీణ యువత తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి 2017 లో భారతదేశం నుంచి అంతర్జాతీయ బాస్కెట్ బాల్ కు ప్రాతినిధ్యం వహించిన నాగ జస్వంత్ రెడ్డి పాల్గొని క్రీడాకారులకు క్రీడా ప్రేరణ కల్పించి ప్రోత్సహించారు. అనంతరం మండల స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు క్రీడా సామాగ్రి, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సంక్షేమ శాఖ సహాయకులు మణికంఠ, మహిళా కార్యదర్శి బేబీ, సచివాలయ సహాయకుడు వెంకటయ్య, డిజిటల్ అసిస్టెంట్ రాణి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి మండల సచివాలయాల్లో సామాజిక సమతా సంకల్పం.

## అంబేడ్కర్ చిత్రపటా ల కు పూలమాల లు, ప్రతిజ్ఞ.

మదనపల్లె జనవరి 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :సామాజిక సమతా సంకల్పం లో భాగంగా మదనపల్లి మండలం నందు 9 గ్రామ సచివాలయం లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్. అంబేడ్కర్ చిత్రపటా ల కు పూలమాల లు వేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమం లో అంబేడ్కర్ సూచించిన సామాజిక న్యాయం బాటలో అందరూ నడుచుకుంటామని ఫ్లెక్సీ ల పై మార్కర్ తో సంతకము చేయడము జరిగింది. అదే విధంగా ఈ నెల 19వ తేది న సీఎం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహము ఆవిష్కరణ చేస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం కు ప్రతి సచివాలయం నుంచి 5 మందిని ఎంపిక చేయడం మరియు వారి పేర్లు రిజిస్ట్రేషన్ చేయడము పూర్తి చేసినట్లు ఎంపీ డిఓ భాను ప్రసాద్ తెలిపారు. అలాగే ప్రతి సచివాలయం నుంచి వెల్ఫేర్ అసిస్టెంట్స్ పర్యవేక్షణ లో కాలేజి ల నందు సామాజిక న్యాయం కు సంబంధించి వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగిందని ఎంపిడిఓ తెలిపారు.ఈ కార్యక్రమం లో వైకాపా నాయకులు వెలుగు చంద్రా, స్థానిక సర్పంచ్ లు, ఎంపిటిసి సభ్యులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ బీసీ ఐక్యవేదిక, బీసీ ఫెడరేషన్, జైబిసి సంఘాల ఆధ్వర్యంలో సమా వేశం

శేరిలింగంపల్లి, జనవరి 09 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం టీఎన్జీవో కాలనీ కార్యాలయంలో జరిగిన భవిష్య ప్రణాళిక రథయాత్ర, హైదరాబాద్ పట్టణంలో పాదయాత్ర ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకోవడం కోసం ముఖ్య నాయకులు తమ తమ అభిప్రాయాలు తెలియజేశారు. మొదటగా జై బీసీ అధ్యక్షులు కస్తూరి గోపాలకృష్ణ అధ్యక్షతన జేఏసీ ఏర్పాటు చేద్దామా లేదా జైబీసీ ఆర్గనైజేషన్ ద్వారా వెళ్దామా అని నాయకుల అభిప్రాయాలు కోరారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ..ఈ నాలుగు సంఘాలు కాకుండా విస్తృతంగా మరికొన్ని ముఖ్య సంఘాలను ఆహ్వానించి చర్చించి నిర్ణయం తీసుకుందామని కోరారు. ఒకసారి ఐకమత్యంతో అడుగు ముందు కేసిన తర్వాత కచ్చితంగా పనిచేసే అధికార సాధనలో ముందుకెళ్దామని చెప్పారు. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్ కె సాయన్న జేఏసీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఇందులో అన్ని సంఘాలను కలుపుకొని సమాఖ్య రూపంలో ముందుకెళ్దామని కోరారు తెలంగాణ జేఏసీ ఉదహరించారు. అతిథిగా వచ్చిన నందకుమార్ యాదవ్ ప్రసంగిస్తూ ఐకమత్యంతో అధికార సాధన ముఖ్యమ అనీ తెలియజేశారు ప్రతిష్టమైన ప్రణాళిక ద్వారా ముందుకెళ్లాలని సూచించారు. లింగంపల్లి బిసి ఐక్యవేదిక అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ ముందుగా శేరిలింగంపల్లి ని మాడల్ గా తీసుకొని ప్రజా సమస్యల మీద పనిచేసే విధానం కావాలన్నా ముఖ్యంగా శేరిలింగంపల్లిలో వాడవాడలా కమిటీలు వేయాలని తెలియజేశారు. మియాపూర్ ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ మాట్లాడుతూ..ఐకమత్యం మనకు బలం ముందుగా శేరిలింగంపల్లి ని పటిష్టం చేసి ముందుకెళ్లాలని తెలియజేశారు. యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్ ఆర్గనైజేషన్ పేరు ఖరారు చేసి ఉద్యమ బాట ద్వారా సమస్యలపై పోరాటం చేసి ప్రజలకు సహాయం చేద్దామని కోరారు. కూకట్ పల్లి ఏరియా ప్రధాన కార్యదర్శి సెల్వరాజ్ మాట్లాడుతూ..యువత మీ పెద్దల సలహాలతో ముందుకు వచ్చి పనిచేయటానికి సిద్ధంగా ఉన్నారని ప్రజలతో మమేకమే పని చేద్దామని తెలియజేశారు.డాక్టర్ సత్యనారాయణ ముఖ్య సలహాదారు ఆర్గనైజేషన్ పేరు ఖరారు చేసి అందరూ కలిసి పని చేద్దామని బీసీ ఆర్గనైజేషన్ బలోపేతం చేసి ముందుగా హైదరాబాద్ నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పని చేద్దామని



చెప్పారు. కనకాచారి మన అభిప్రాయం తెలుసుకోవచ్చు, ఉద్యమ రూపంలో ముందుకెళ్లి మన ఐకమత్యంతో బలమైన పోరాటం ద్వారా అధికారం సాధిద్దామని దానికి ఖర్చులు భరించటానికి ఆర్థికంగా అందరు సిద్ధంగా ఉండాలని అధికారమే అంతిమ లక్ష్యమని, అధికారం ద్వారా పేదరికం పోతుంది బీసీలకు న్యాయం జరుగుతాయి కోరారు. మధుకరాచారి ఉపాధ్యక్షులు జెఏసీ ఏర్పాటు చేసి అందరిని ఏకం చేసి సంఘాలతో కలిసి అధికార సాధనలో భాగస్వాములై ప్రజా సమస్యల మీద పోరాటం చేద్దామని తెలిపారు. విద్యార్థులు జేఏసీ చైర్మన్ శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ..అందరూ కలిసి ఐకమత్యంతో సాధించలేనిది ఏమీ లేదని తెలిపారు. అందరి సలహాలు అనంతరం కస్తూరి గోపాలకృష్ణ మనకు పార్టీ అవసరమని బీసీ మనుగడ పార్టీతోనే ముడిపడి ఉందని అన్నారు. బేరి రామచంద్ర యాదవ్ అన్ని కులాలను సంఘాలను నాయకులను కలుపుకొని ఉద్యమం చేస్తే అధికారం సాధ్యం అని, బలోపేతం అయిన తర్వాత అధికార దిశగా పయనిద్దామని, పేదల కష్టాలు దూర మవ్వటానికి కృషి చేయాలని సమస్యలపై పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.జేఏసీ ఐక్యవేదిక ద్వారా పనిచేస్తూ ప్రజల్లోకి వెళ్దామని ఐకమత్యంతో కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు.

## ప్రజా సమస్యల పట్లఅధికారులు అప్రమత్తంగా ఉండాలి

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





ఖానాపూర్ జనవరి 9(తరణం బ్యూరో) ప్రజా సమస్యల పట్ల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి ఎప్పటికప్పుడు తీర్చాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బజ్జు అన్నారు మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామ స్థాయిలో అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వ అధికారులు బాధ్యతగా పని చేయలన్నారు సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు మోహిత్ అధ్యక్షతన జరగక ఎంపీడీవో బాల మల్లేష్ ఎంపీపీ ఉపాధ్యక్షులు వాల్ సింగ్ పలువురు సర్పంచులు, ఎంపిటీసీలు ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను శాలువాతో సన్మానించారు నీటి సౌకర్యం లేని గ్రామాలను గుర్తించి అయా గ్రామాలకు గ్రిడ్ ద్వారా తాగు నీటిని అందించాలన్నారు.అక్రమంగా ఇసుకరవాణా చేసే వారిపై సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సదర్మట్ కింద సాగు అయ్యే పంటలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందె విధంగా చర్యలు తీసుంటానని అన్నారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు రాని అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశానికి వచ్చే ఆయా శాఖల అధికారులు పూర్తిస్థాయి నివేదికలను వెంట తీసుకొని రావాలనీ ఎం ఎల్ ఏ ఆదేశించారు. కడెం మండలానికి త్వరలో 108 వాహనం వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు మండల స్థాయి ప్రజాప్రతినిధులు సర్పంచులు పాల్గొన్నారు

# అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొబైల్ సైన్స్ ల్యాబ్ ప్రారంభం



నిర్మల్ జనవరి 9(తరణం బ్యూరో)అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మల్ లో సేవలు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రారంభించారు 23 రాష్ట్రాల్లో వీరి సేవలు దిగ్విజయంగా కొనసాగుతున్నయని విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత, తెలుసుకోవాలనే కుతూహలం ప్రేరేపించడం , సైంటిఫిక్ టెంపర్ ను పెంపొందించే విధంగా ప్రయోగాత్మకమైన బోధన ద్వారా ప్రతి ఒక్క గ్రామీణ ప్రాంత విద్యార్థికి సైన్స్ లో ఉన్న మెలకువలను నేర్పడానికి,సైన్స్ పరిజ్ఞానం విస్తృతం చేయడానికి కృషి చేస్తు%శీ%దని అన్నారు అగస్త్య ఫౌండేషన్ రాష్ట్రస్థాయిలోమొబైల్ సైన్స్ ల్యాబ్సైన్స్ సెంటర్ లాబ్ , బైక్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు జిల్లాలో ఎంపిక చేసిన తొమ్మిది పాఠశాలలో ఆగస్త్యా ఫౌండేషన్ ద్వారా మొబైల్ సైన్స్ లాబ్ సేవలు 2500 మంది విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని ఒక ఏడాది కాలంలో ఈ ల్యాబ్ ఎంపిక చేయబడిన 9 పాఠశాలలో ప్రతి ఒక్క విద్యార్థి దగ్గరికి పదిసార్లు విసిట్ చేసి వారిలో ఉన్న సైన్స్ లోని మెలకువలను విద్యార్థులకు స్వయంగా ప్రయోగ పూర్వకంగా నేర్పడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ మొబైల్ సైన్స్ ల్యాబ్ ఎన్ జి వోద్వారా మన జిల్లాలోకి రావడం శుభ పరిణామం అని తద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సైన్స్ లో ఉన్న మెలకువలు తెలుసుకోవడానికి ఇది ఒక మంచి అవకాశం అనిఅన్నారు దీనికోసం ఆగస్త్యా ఫౌండేషన్ నిరంతరంగా సేవలు జిల్లా స్థాయిలో వినియోగించు కోబోతున్నామని తెలిపారు . ఈ ఫౌండేషన్ ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఇంటెల్ ఆర్థిక సహకారం తో పనిచేస్తుంది అని అన్నారు. మొబైల్ సైన్స్ ల్యాబ్ లో విద్యార్థులకు చెంతకే వచ్చి ప్రయోగాత్మక బోధన విద్యార్థుల్లో సైన్స్ పట్ల మక్కువ ఉన్న వాళ్ళు సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు, విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం అలవాటు చేసుకోవాలి అని అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అన్ని విషయాల్లో అవగాహన పెంచుటకు కృషి చేస్తున్నారని కొనియాడారు... విద్యార్థులతో మాట్లాడి, ప్రయోగాలపైన అనుభవాలను దగ్గరుండి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆగస్త్యా ఫౌండేషన్ జనరల్ మేనేజర్ బలరాం , ఏరియా మేనేజర్ శ్రీదేవి , మండల విద్యాధికారి శంకర్ , విద్య శాఖ సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీదేవి, నర్సయ్య , ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ పద్మ టి ఎస్ ఆర్ ఎస్ సోఫినగర్ ప్రిన్సిపల్ గంగా శంకర్ , కేజీబీవీ స్పెషల్ అఫిసర్ లతా దేవి,సుజాత , వివిధ సంఘాల బాధ్యులు ,జిల్లా లోని అన్ని సబ్జెక్ట్ ఫోరమ్ ల అధ్యక్ష కార్యదర్శులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## నిర్మాణం పటిష్టంగా చేయాలి. రేంకొనివాగు వంతెన శంకుస్థాపన ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్




ఖానాపూర్ జనవరి 9(తరణం బ్యూరో) నిర్మించబోయే ఖానాపూర్ మండలంలోని దిలావర్పూర్ రేంకొని వాగు వంతెన పటిష్టంగా చేపట్టాలని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జుపటెల్ అన్నారు గతంలో నిర్మించిన నిర్మాణం నాణ్యత లేక కుప్పకూలిందని తెలిసిందని ఎమ్మెల్యే అన్నారు ప్రజలకు ఉపయోగాపడే పనుల్లో లోపం జరిగితే సహించేది లేదని అన్నారు ఈ రే%శీ%కొని వాగు వంతెన వల్ల సుమారు 22 గ్రామాల ప్రజలకు రహదారి సౌకర్యం కలుగుతుందని అన్నారు 5 కోట్ల 20 లక్షలచే నిర్మించబోయే పనులకు భూమి పూజ చేసిన సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామనాయకులు ప్రతాప్ రావు ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురాసత్యం నాయకులు అమనుల్ల ఖాన్ గంగ నరసయ్య తోట సత్యం మాజీ తోపాటు పలువురు పాల్గొన్నారు

## పలువురుని పరామర్శించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ఖానాపూర్ జనవరి 9(తరణం బ్యూరో) ఖానాపూర్ మండలంలోని పలు ప్రాంతాల్లో ఇటీవల కాలంలో వివిధ కారణాలతో మరణించిన, అనారోగ్యం,ప్రమాదాల, పాలైన వాళ్ళ కుటుంబాలను ఎమ్మెల్యే బొజ్జపటేల్ పరామర్శించారు ఈ కార్యక్రమంలో భాగంగా టిఆర్ఎస్ నాయకులు సురేష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొనికని దయానంద్ ఇతర కుటుంబాలతో పాటు స్థానిక విలేకరి మహమ్మద్ కైసర్ కుటుంబాలను కలిసి పరామర్శించి సానుభూతి ప్రకటించారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ నెంబర్ యూసఫ్ ఖాన్ తదితర నాయకులు పాల్గొన్నారు

## విభిన్న భాషల మధ్య ఐక్యతే భారతదేశ విశిష్టత..ఆచార్య సి.మృణాళిని వ్యాఖ్య



శేరిలింగంపల్లి, జనవరి 09 (తరణం ప్రతినిధి):కేంద్రీయ విద్యాలయం భారతదేశంలో భిన్న భాషలు ఉన్నప్పటికీ వాటి మధ్య ఐక్యత కొనసాగడం భారతీయ భాషలలోని విశిష్ట లక్షణం అని, దానికి మహాభారతాన్ని సజీవ ఉదాహరణగా పేర్కొన వచ్చునని కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు విభాగం కన్వీనర్, సిలికానాంధ్ర ( యుఎస్ఏ) తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య సి.మృణాలిని పేర్కొన్నారు. మంగళవారం హెచ్ సియు మానవీయ శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో భారతీయ భాషోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహాకవి సుబ్రహ్మణ్య భారతి జన్మదినోత్సవాన్ని భారతీయ భాషా దినోత్సవంగా ప్రతి యేడాది డిసెంబర్ 11 వతేదీన జరుపుకోవాలని భారత ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో, ఆ కార్యక్రమాన్ని ఈనెల 9వ తేదీన స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ ఆడిటోరియంలో డీన్, ఆచార్య వి.కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. మహా భారతాన్ని మూలంలో భావం కోల్పోకుండా తెలుగులోకి అనుసృజన చేసిన గొప్పతనం కవిత్రయ భారతానికి చెందుతుందని, వ్యాస మహాభారతంలోని పరమార్థాన్ని యథాతథంగా తెలుగులోకి తీసు కొచ్చారన్నారు. తెలుగు ప్రజలకు భక్తి కంటే లౌకిక విషయాల పట్ల ఆసక్తి ఎక్కువ అనీ, ఆ దిశగానే సాహిత్యం కూడా వెలువడిందన్నారు. సుబ్రహ్మణ్య భారతి తన రచనల్లో కందుకూరి వీరేశలింగం పంతులుని ఒక పాత్రగా చేసి ఆయన గొప్పతనాన్ని వర్ణించారని సోదాహరణంగా వివరించారు. తమిళ కవి అయినప్పటికీ తెలుగు సుందరమైన భాషగా సుబ్రహ్మణ్య భారతి ప్రశంసించడం ఆయనలోని జాతీయతా స్ఫూర్తికి నిదర్శనం అన్నారు. అటువంటి సుబ్రహ్మణ్య భారతి పేరుతో భారతీయ భాషా దినోత్సవాన్ని జరపడం ఎంతో ఔచిత్యమైన చర్యగా ఆచార్య మృణాళిని వ్యాఖ్యానించారు. కేంద్ర సాహిత్య అకాడమీ కూడా 24 భాషలలో జాతీయస్థాయిలో పురస్కారాలను ఇస్తుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన డీన్ ఆచార్య వి. కృష్ణ మాట్లాడుతూ..భారతీయ భాషా దినోత్సవం భారతీయ సమైక్యతకు నిదర్శనంగా భావించాలన్నారు. మరొక ప్రత్యేక అతిథి ఇఫ్లూ యూనివర్సిటీ అనువాద శాఖ అధ్యక్షులు ఆచార్య వి.బి.తారకేశ్వర్ భారతదేశంలోను, రాష్ట్రాలలోను భిన్న భాషలకు కేంద్రంగా కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ శాఖ అధ్యక్షులు ఆచార్య సి.అన్నపూర్ణ సుబ్రహ్మణ్య భారతి కవితలను, ఆచార్య పిల్లలమర్రి రాములు తెలుగు కవితను ఆలపించారు. ఈకార్యక్రమానికి సమన్వయకర్తగా తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యవహరించినా, తులనాత్మక సాహిత్య కేంద్రం, ఉర్దూశాఖల అధ్యక్షులు ఆచార్య జె.భీమయ్య, ఆచార్య ఏ.ఎమ్.ఫజులుల్లాలు కార్యక్రమానికి స్వాగతం, వందన సమర్పణలు చేశారు. కార్యక్రమంలో మానవీయ శాస్త్రాల విభాగంలోని అన్ని శాఖల అధ్యక్షులు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



నిర్మల్ జనవరి 9(తరణం బ్యూరో) యువతకు చేయూతనిచ్చే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ శంగ్వాన్ మంగళవారం ప్రారంభించారుయాక్సెంచర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారి సి ఎస్ ఆర్ ఇనిషియేటివ్ కింద నిర్మల్ డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ తో అనుసంధానమై నూతనంగా ఇంటిగ్రేటెడ్ మోడల్ ఫర్ స్కిల్ డెవలప్మెంట్ మైక్రో ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ సంస్థ నిర్మల్ టౌన్ లో నేడు ప్రారంభించబడిందిఅనంతరం సంస్థ ప్రతినిధులు ఈ ప్రోగ్రాం యొక్క ఉద్దేశాన్ని వివరిస్తూ నిర్మల్ జిల్లాలో 500 మంది యువతకి స్కిల్ డెవలప్మెంట్ , మైక్రో ఎంటర్ప్రైజెస్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ద్వారా లబ్ధిచే కూరుతుందని తెలియజేశారు మహిళలకు ప్రాధాన్యం ఇవ్వబడుతుందని ఈ ప్రోగ్రాం ని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ , ఈ డి ఐ ఐ సంస్థ వారు ఆచరణలోకి తీసుకొస్తున్నారని అన్నారు అనంతరం కలెక్టర్ యువతని ఉద్దేశించి శిక్షణ నైపుణ్యాల యొక్క విలువలను తెలియజేస్తూ అభినందించారు18 నుండి 30 సంవత్సరాల లోబడి ఉన్న యువత ఆసక్తి ఆసక్తి గల వాళు ఈ ఫోన్ నెంబర్లకి8374931781915491 4703 సంప్రదించాలని కోరారు గాయత్రి బ్యాంక్ కాంప్లెక్స్ సెకండ్ ఫ్లోర్లో స్కిల్ డెవలప్మెంట్ సంబంధితలను సంప్రదించాలని సూచించారు

## నేటితో పెండింగ్ వాహన చాలన్ల ముగింపు ఎస్పీ జానకి షర్మిల




నిర్మల్ జనవరి 9(తరణం బ్యూరో) తెలంగాణ ప్రభుత్వం పెండింగ్లో గల వాహనాల కు భారీగా డిస్కౌంట్లు ఇచ్చిందని ఇది నేటితో ముగియ నుందని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అన్నారు వివిధ వాహనాలకు వివిధ రకాలుగా 60 నుండి 90 శాతం వరకు భారి డిస్కౌంట్ ఇవ్వడం మంచి అవకాశం అని అన్నారు దీన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని వాహన పెండింగ్ చాలాన్ దారులను ఎస్పీ కోరారు వెంటనే ఆన్లైన్లో చెల్లించాలని అన్నారు

# ప్రతి భారతీయుని గుండెలో డా. బిఆర్ అంబేద్కర్‌ది చెరగని ముద్ర

### కుల, మత రహిత సమాజ నిర్మాణానికి అంబేద్కర్ కృషి...
### జాయింట్ కలెక్టర్ కుర్మానాధ్
### నగర్ మేయర్ స్రవంతి.





నెల్లూరు జనవరి 9(తరణం బ్యూరో )ప్రతి భారతీయుని గుండెలో భారత రాజ్యాంగ నిర్మాత, గొప్ప మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ది చెరగని ముద్ర అని నెల్లూరు నగర మేయర్ పోట్లూరి స్రవంతి పేర్కొన్నారు. మంగళవారం నెల్లూరు నగరంలోని కస్తూర్భ కళాక్షేత్రంలో సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం, నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ...ఈనెల 19న విజయవాడ స్వరాజ్ మైదాన్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించున్న నేపథ్యంలో రాష్ట్రమంతా పండగ వాతావరణంలో అంబేద్కర్ స్ఫూర్తిని చాటేలా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. భారత రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ తనకు హక్కు కల్పిస్తే, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తనకు మేయర్ గా అవకాశం కల్పించారని, అణగారిన జాతులవారు ఉద్యోగం,రాజకీయ రంగాల్లో రాణించేలా రాజ్యాంగంలో హక్కులు కల్పించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ అడుగుజాడల్లో పయనిస్తూ గ్రామ పరిపాలన సాకారం చేస్తూ సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు 50శాతం రిజర్వేషన్ అమలు చేసి నామినేటెడ్ పదవులు కల్పించి సీఎం సామాజిక సాధికారతకు పెద్దపీట వేశారన్నారు. జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ మాట్లాడుతూ..దేశం గర్వించదగ్గ గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని, ఆయనను స్మరిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించుకోవడం, ఇందులో పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఎంతో ముందు చూపుతో భారతదేశానికి అతిపెద్ద, దృఢమైన రాజ్యాంగాన్ని రూపొందించి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి హక్కులు ప్రసాదించి పౌరుల జీవన ప్రమాణాలు మెరుగుపర్చిన గొప్ప దార్శనీకుడు అంబేద్కర్ అని కొనియాడారు.తొలుత అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వికాశ్ మర్మత్, డిఆర్‌డిఎ పీడీ సాంబశివారెడ్డి, జడ్పీ సిఇవో చిరంజీవి, అడిషనల్ కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, డిఇవో గంగా భవాని, ఐటిడిఎ పీవో మందారాణి. టిపిఆర్‌వో ప్రసాద్, వక్తలు ప్రొఫెసర్ సునీత, లతీఫ్ కుట్టి, డాక్టర్ కిరణ్, స్వర్ణ వెంకయ్య, పులి చెంచయ్య, జి.ఆర్. అంబేద్కర్, కె.ఎలిషా కుమార్, బద్దెపూడి రవీంద్ర, పి.మస్తానయ్య, డా.సుబ్రమణి, కుడుముల సుబ్బారావు, బాలకృష్ణ, కృష్ణప్రసాద్, బాలచెన్నయ్య, పి సుబ్బయ్య, జిల్లా అధికారులు, విద్యావేత్తలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఎన్ఎస్ఎస్ అధికారిగా డాక్టర్ పోల ఉమామహేశ్వరరావు



(విశాఖపట్నం.జనవరి09, తరణం ప్రతినిధి)డాక్టర్ వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ పోల ఉమామహేశ్వరరావు కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెస్ట్ జాతీయ సేవా పథకం అధికారి అవార్డ్ కు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన ఈనెల 12వ తేదీ 11గంటలకు ఏపీ సెక్రటేరియట్ మంగళగిరిలో అవార్డు తీసుకుంటారు . ఈ సందర్భంగా అవార్డుకి ఎంపికైన డాక్టర్ పోల ఉమా మహేశ్వరరావు ను ఆంధ్ర విశ్వ కళా పరిషత్ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్నాథ్,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయ బాబు అధ్యాపకులు అభినందించారు.

# జ్ఞానోదయ పాఠశాల నందు రంగోలి ముగ్గులు.



మదనపల్లె జనవరి 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక జ్ఞానోదయ పాఠశాల నందు రంగోలీ ముగ్గుల పోటీలు నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినులు పాల్గొని తమ నైపుణ్యాన్ని వివిధ రకాల రంగుల ద్వారా ప్రదర్శించారు. విద్యార్థినులు సంక్రాంతి ముగ్గుల పోటీలో పాల్గొని తమ తమ ప్రతిభను కనబరిచి పండుగ ప్రత్యేకతను చాటి చెప్పారు . ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కామకోటి ప్రసాద్రావు, భవానీ ప్రసాద్ లు ఉత్తమ ముగ్గులను ఎంపిక చేసి విజేతలకు బహుమతులు ప్రదానం. చేశారు.

# నిరుద్యోగులను నట్టేట ముంచిన జగన్



ఒంటిమిట్ట జనవరి 9 తరణం విలేఖరి రాష్ట్రంలో జగన్ సర్కారు నిరుద్యోగులను నట్టేట ముంచిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. ఒంటిమిట్ట బిజెపి కార్యాలయంలో మంగళవారం ఒంటిమిట్ట బిజెపి మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులను నట్టేట ముంచడం దుర్మార్గమన్నారు. నేను అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని చెప్పడం మర్చిపోయారా అని ప్రశ్నించారు. సంవత్సరంలో జనవరి ఒకటో తేదీ క్యాలెండర్ మారినట్టు ప్రతి సంవత్సరం కూడా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి మీ పూర్తి సమయం ఇంకొక 100 రోజుల్లో పూర్తవుతున్నప్పటికీ జాబ్ క్యాలెండర్ ఎక్కడ అని ప్రశ్నించారు. లక్షలాదిమంది నిరుద్యోగులు రోడ్డున పడి ఏం చేయాలో దిక్కు తోచక పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారు దీనికి నిరసనగా బీజేవైఎం ఆధ్వర్యంలో విజయవాడలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు వంశీ నాయకత్వంలో రెండు రోజుల నుండి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు వారితోపాటు వందలాదిమంది యువకులు కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం ఏమనగా ఇప్పటికైనా మీరు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న లక్షలాది ఉద్యోగాలు భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు, బిజెపి పార్లమెంటు నాయకులు తోట నగేష్, జీకే నాగరాజు, బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గురూజీ వర్మ, మండల ఉపాధ్యక్షులు రామయ్య, బీరంగుల రామయ్య, బిజెపి సీనియర్ నాయకులు సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ పాత్రికేయులకు సాయినాథ్ శర్మ ఆపన్నహస్తం

### ప్రతి ఒక్కరికి రూ 10 లక్షల విలువచేసే ప్రమాద బీమా
### సాయన్నకు జర్నలిస్టుల కృతజ్ఞతలు



కమలాపురం, జనవరి 09:-(తరణం విలేకరి)జిల్లాలోని కమలాపురం పట్టణానికి చెందిన ప్రజా నాయకుడు, రాష్ట్ర టీడీపీ మాజీ కార్యదర్శి,పుణ్య భూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశీభట్ల సత్యసాయినాథ్ శర్మ నూతనసంవత్సర శుభాకాంక్షలతో నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా మిత్రులకు , ఒక్కొక్కరికి రూ.10 లక్షల విలువచేసే ప్రమాద బీమా తన సొంత నిధులతో చేయిస్తున్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వెళ్లిన స్థానిక మీడియా సభ్యులతో ముచ్చటిస్తూ కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ వారికి ఈ విషయాన్ని మంగళవారం వెల్లడించారు. దీంతో కమలాపురం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాయన్నకు పాత్రికేయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమపై ప్రత్యేక దృష్టి సారించి తన సొంత నిధులతో సాయన్న తమకు రూ.పది లక్షలు విలువచేసే ప్రమాద బీమా చేయిస్తుండటం అభినందనీయమన్నారు. అనంతరం సాయినాథ్ శర్మ మాట్లాడుతూ పాత్రికేయులు నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తూ సమస్యలను పత్రికల ద్వారా వెలుగులోకి తీసుకు వస్తున్నారని అభినందించారు. తమ కుటుంబాలను కూడా వారు పట్టించుకోకుండా రాత్రింబవళ్లు ప్రజలతో మమేకమవుతుంటారని చెప్పారు. న్యూస్ కవరేజ్ నిమిత్తం వివిధ ప్రాంతాలకు తిరుగుతుంటారని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టులకు తన వంతుగా సహాయం అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. భవిష్యత్తులో కూడా నియోజకవర్గ పరిధిలోని కమలాపురం, సికె దిన్నె, చెన్నూరు, వీఎన్ పల్లె, వల్లూరు,పెండ్లిమర్రి మండలాల పాత్రికేయులకు అండగా ఉంటానని ఆయన తెలిపారు

# మునిసిపల్ కార్మికులు అంటే రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకింత అలుసు.

### మునిసిపల్ సమ్మె ఎడవ రోజుకు చేరిన
### స్పందించని రాష్ట్ర ప్రభుత్వం.
### బిక్షాటన తో కార్మికులు నిరసన.



మదనపల్లి జనవరి 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం ఏడవ రోజులకు చేరుకున్న సందర్భంగా కార్మికులు మదనపల్లి పట్టణంలో మునిసిపల్ కార్యాలయం వద్ద నుండి బెంగుళూరు బస్టాండ్ మీదుగా బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె మురళి, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వర్రీ సురేష్ కుమార్ మాట్లాడుతూ మునిసిపల్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని గత ఏడు రోజులగ నిరవదిక సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, మునిసిపల్ శాఖ మంత్రి, కార్యదర్శులు కాని సంబంధిత అధికారులు ఏమాత్రం సమ్మె పరిష్కార దిశగా చర్చలు జరపలేదన్నారు. చర్చల పేరుతో కాలక్షేపం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బొత్స సత్యనారాయణ అర్థంకాని మాటలతో అర్థరహితమైన చర్చలు చేస్తున్నారని కేంద్రం ఇస్తున్న హెల్త్ అలవెన్సును జీతంలో కలిపి ఇస్తామని అనడం ప్రభుత్వ దిగజారుడు తనానికి నిదర్శనం విమర్శలు గుప్పించారు. మునిసిపల్ కార్మికులు జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, పైగా ఇప్పుడు తన సలహాదారులు, మంత్రులు కారికుల స్థానంలో ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తామని బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని, మునిసిపల్ కార్మికులు ఇలాంటి ప్రభుత్వాలను అనేకం చూసారని రేపు ప్రత్యామ్నాయం మేము చూసుకుంటామని సవాల్ చేశారు. కార్మికులు అడిగిన ప్రతి డిమాండు ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలని, సమాన పనికి సమాన వేతనం సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు అమలు చేయమని, కరోనా తో మరణించిన కార్మికులకుల కుటుంబాలకు యాభై లక్షలు ఎక్స్గ్రేషియా ఇస్తామని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయమని అడుగు తున్నామే తప్ప గొంతెమ్మ కోర్కెలు కొరలేదన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారంతోనే సమ్మె విరమణ జరుగుతుంది తప్ప, పాలకవర్గాల బెదిరింపులతో సాధ్యంకాదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోసించి సానుకూలమైన చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు పృథ్వీరాజ్, వరప్రసాద్, ఇంద్రాణి, తిరుమలప్ప, గోపాల్, నాగరాజు, లోకేష్, కార్మికులు పాల్గొన్నారు.

# సిఎస్ఐ చర్చి గ్రౌండ్‌ను పరిశీలించిన పుత్తా

### - ఈ నెల 19న చంద్రబాబు బహిరంగ సభ.



కమలాపురం, జనవరి 9(తరణం విలేఖరి)ఈ నెల 19న కడప జిల్లాలో తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కమలాపురానికి వస్తున్నారు. ఈ సందర్భంగా కమలాపురంలోనిసిఎస్ఐ చర్చి గ్రౌండ్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేసేందుకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమలాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ పుత్తా నరసింహారెడ్డి స్థలాన్ని మరియు హెలిపాడ్ పరిశీలించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

### - డైరెక్టర్ శంకర్ రెడ్డి

బ్రహ్మంగారి మఠం, జనవరి 09 (తరణం విలేఖరి) : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేయడం జరుగుతుందని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మైదుకూరు వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ మన్యం శంకర్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మండలంలోని డి.నేలటూరు పంచాయతీలో గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ హాజరై మాట్లాడుతూ వైయస్ జగన్ ప్రభుత్వంలో పేద బడుగు బలహీనవర్గాల ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోరి ఇంటిముందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు. దేశం లో ఏ రాష్ట్రం చేపట్టలేని విధంగా మన రాష్ట్రంలో ప్రారంభించడం ఎంతో గర్వకారణంగా ఉందని వారు తెలిపారు. అనంతరం వారు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్ల ను ప్రజలకు పంపిణీ చేసి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో బద్వేలు డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ఓ మల్లేష్ , మండల స్పెషల్ ఆఫీసర్ నరసింహా రెడ్డి, ఎంపీడీవో వెంగముని రెడ్డి, సర్పంచ్ తండ్రి సుబ్బరామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

10.01_Thur-Tharanam 1-8.qxd 09-01-2024 20:50 Page 7



# ఎస్మా ఉపసంహరించుకోవాలి

## - సీఐటీయూ



రాజంపేట. జనవరి. 9 (తరణం ప్రతినిధి)రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా అంగన్వాడీలపై ప్రయోగించిన ఎస్మా చట్టాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా 29వ రోజు మంగళవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నుంచి అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఆర్ అండ్ బి అతిథి గృహం వరకు ర్యాలీ చేపట్టారు. అతిథి గృహం వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చిట్వేలి రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు కాదని అంగన్వాడీలకు గౌరవ వేతనం ఇస్తూ నేడు ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే ఎస్మా చట్టం వారిపై ప్రయోగించడం అవివేకమైన చర్య అని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం కల్పించే వరకు ఉద్యమం ఆగదని, ఎస్మా చట్టాలకు లొంగమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు శివరంజని, విజయ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న పుట్టా ...



బ్రహ్మంగారి మఠం, జనవరి 09(తరణం విలేఖరి) : మండలం లోని నరసన్న పల్లె గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు టీడీపీ ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ప్రతి ఇంటికి వెళ్లి అక్క చెల్లమ్మలను, ప్రజలను కలసి బాబు గారు ప్రకటించిన మ్యాని పోస్ట్ లోని మహాశక్తి పథకం గురించి వివరించడం జరిగినది. కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు, మహిళలకు జిల్లాలో ఆర్టీసి లో ఉచిత ప్రయాణం, చదువుకునే పిల్లలకు ఒక్కరికీ 15 వేలు, నిరుద్యోగ భృతి 3 వేలు, మహిళకు నెలకు 15 వందలు, రైతులకు సంవత్సరానికి 20 వేలు తదితర పథకాలను ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, మిల్లు శీను, చెన్నుపల్లె జయరాం రెడ్డి, పూజ శివ యాదవ్, నాగిపోగు గంగయ్య, బాలగాని నారాయణ, సన్నపురి శీను తో సహా తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తేదిన శ్రీ పుష్పాచలేశ్వర స్వామీ దేవస్థానంలో మాసశివరాత్రి సంబరాలు.



కమలాపురం, జనవరి 9(తరణం విలేకరి )కమలాపురం నియోజకవర్గంలోనిపవిత్రపంచనది,శ్రీ పుష్పగిరి పుణ్యక్షేత్రం కొండ శిఖరాగ్రభాగంపై శ్రీ పుష్పాచలేశ్వర స్వామీ దేవస్థానం పునరుద్ధరణ జరిగినప్పటి నుంచి నిత్యార్చణలు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో జనవరి10 వతేదిన మాసశివరాత్రి సందర్భముగా గణపతిపూజ ,విశేష అభిషేకాలు,పంచామృత రుద్రాభిషేకం, అన్నాభిషేఖం,అష్టోత్తర శతనామావళి, భజనలు, తీర్థప్రసాద వినియోగము చేయనున్నట్లు,శ్రీ రామరాజ్యం హిందుత్వ చైతన్య వేదికట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు అంభా బత్తుల అండకొండ రాముడు తెలిపారు. భక్తులు విరివిగా పాల్గొని స్వామీ కృపకు పాత్రులు కాగలరని నిర్వాహకులు కోరారు.

# లి పి సి ఆర్ కళ్యాణ మండపంలో వలిమాకు హాజరైన సుగవాసి బాలసుబ్రమణ్యం , మండిపలి



అన్నమయ్య జనవరి 9 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని పిసిఆర్ కల్యాణమండపంలో జరిగిన తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు మస్తానీ కుమారుని వలిమాకు తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం , తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించాడు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు బాషా ఖాన్, ఇర్షాద్, ఖలీల్ గారు గుట్టివీడు మాజి సర్పంచ్ ప్రభాకర్ నాయకుడు,టిడి పి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# పరిశ్రమలు లేవు...టూరిజం డెలవప్ లేదు, అభివృద్ధి సున్నా..

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం...
## మాజీ మంత్రి పొంగూరు నారాయణ





నెల్లూరు జనవరి 9(తరణం బ్యూరో )నెల్లూరు 10వ డివిజన్ ఉస్మాన్ సాహెబ్‌పేటలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీనారాయణకి పూల వర్షంతో బ్రహ్మరథం పట్టిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అనేక అప్పులు చేసి...మన నెత్తి మీదీ రూ. 13 లక్షల కోట్ల రూపాయలు అప్పు పెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ ఎద్దేవా చేశారు. నెల్లూరు నగరం 10 డివిజన్ ఉస్మాన్ సాహెబ్ పేట తదితర ప్రాంతాల్లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు తిరుమలనాయుడు, టీడీపీ నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నారాయణకి పూల వర్షం కురిపిస్తూ బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా నారాయణ ఇంటింటికెళ్లి...టీడీపీ చేసిన అభివృద్ధి తెలియజేస్తూ... గత ఐదేళ్లుగా వైసీపీ చేస్తోన్న అరాచకాలు...దౌర్జన్యాలు...దుర్మార్గాలు...దోపిడీలను వివరించారు. మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆటో డ్రైవర్ సైతం తిడుతున్నాడని అన్నారు. ఒక చేత్తో ఇచ్చి...రెండో చేత్తో పదింతలు లాక్కుంటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా దగ్గర లాక్కొని...మాకివ్వడం ఎందుకని ప్రశ్నిస్తున్నారన్నారు. ప్రభుత్వాలు రాష్ట్ర ఆర్థిక స్థితి పెరిగేటట్టుగా వారి పాలసీలు చేయాలన్నారు. ప్రభుత్వాలు ఉండేది అసెంబ్లీలో పాలసీలు చేయటానికేనన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, నాయకులతో చర్చించి ప్రజలకి ఏం అవసరమో చేయటానికే ప్రభుత్వాలు ఉండేదన్నారు. ఏ ప్రభుత్వం అయినా మనుగడ సాధించాలన్నా...ముందుకు పోవాలన్నా...ప్రజల సంక్షేమం, ప్రజల ఆర్థిక అభివృద్ధి ఆలోచించాలంటే ఖచ్చితంగా డెవలప్‌మెంట్ యాంగిల్ ఆలోచించాలన్నారు. డెవలప్ మెంట్ అంటే...ఆ రాష్ట్రంలో గానీ...ఆ జిల్లాలో కానీ...ఆ నియోజకవర్గంలో కానీ...పరిశ్రమలు రావాలన్నారు. పరిశ్రమలు రాకపోతే...ఇన్‌కమ్ రాదన్నారు. ఇన్ కమ్ రానప్పుడు ప్రభుత్వాలు ఏమి చేయలేవన్నారు. ఇప్పుడు జగన్ పరిస్థితి అదేనని తెలిపారు. పరిశ్రమలు తీసుకురాలేదని...టూరిజం డెవలప్ చేయలేదని ఆరోపించారు. దీంతో మన నెత్తి మీద జగన్మోహన్‌రెడ్డి రూ. 13 లక్షల కోట్లు అప్పు భారాన్ని పెట్టేడాని విమర్శించారు. అది తీర్చాల్సిన బాధ్యత మనదేనన్నారు. చంద్రబాబునాయుడు ఇతర దేశాలు నుంచి మన రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ఎంతో కృషి చేశారన్నారు. అలా చేయటం వల్లే... అప్పుడు ఇన్ కమ్ డవలప్ అయిందని గుర్తు చేశారు. ఇన్ కమ్ డెవలప్ కావడం వల్ల...2014 నుంచి 2019 వరకు ప్రజల మీద ఎలాంటి భారాలు మోపలేదని...ట్యాక్స్ లు కూడ వేయలేదన్నారు. అలాగే కరెంటు బిల్లు కూడా ఒక్క పైసా కూడా పెంచలేదని స్పష్టం చేశారు. 132 సంక్షేమ పథకాలను ప్రజలకి అందించిన ఏకైక ప్రభుత్వం టీడీపీయేనన్నారు. ఈ ప్రభుత్వం దివాలా తీసే ప్రభుత్వంగా మారిందని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వంలో నెల్లూరు సిటీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. చక్కటి ఎస్టీఎన్ రోడ్లు, అండర్ గ్రౌండ్ సిస్టమ్, డ్రింకింగ్ వాటర్, పార్కులు, నెక్లెస్ రోడ్డు, అన్నా క్యాంటీన్లు, చక్కటి ఏసీ బస్టాండ్లు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు వేశామన్నారు. దీనివల్ల సొంత ఆస్తి విలువ ఎంతో పెరిగిందని...దీంతో వాళ్ల ఆనందానికి హద్దుల్లేవన్నారు. చంద్రబాబునాయుడు అనేక పరిశ్రమలు తీసుకురావడం వల్లే... హైదరాబాద్ అంత అభివృద్ధి జరిగిందన్నారు. 2024లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని... మళ్లీ చంద్రబాబునాయుడు రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకురావడం ఖాయమన్నారు. ప్రజలందరికి సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తెలుగుయువత నాయకులు తిరుమలనాయుడు మాట్లాడుతూ... ఎవరైనా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే...వారి ఆస్తుల్ని ధ్వంసం చేయడం...వారిపైన అక్రమ కేసులు బనాయించడం వంటి పరిస్థితులు వైసీపీ ప్రభుత్వంలో నెలకొన్నాయన్నారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోందని ఆరోపించారు. అంగవాడీలు, మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించలేని దౌర్భాగ్య దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా...నిరుద్యోగ యువతను జగన్ మోసం చేశాడన్నారు. ప్రజలందరూ టీడీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. 2024లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా...నెల్లూరులో నారాయణ మంత్రిగా అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, జిల్లా తెలుగు యూత్ అధ్యక్షుడు కాకర్ల తిరుమల నాయుడు, 10వ డివిజన్ అధ్యక్షుడు కాకర్ల వెంకట్రావు, వైస్ ప్రెసిడెంట్ దాసరి మల్లికార్జున రావు, సెక్రటరీ మెరం శ్రీనివాసులు యాదవ్, బూత్ కన్వీనర్ ఎర్ర వెంకట్రావు,కోట నరేష్, రవి, సురేష్,బి ఎల్ ఏ శ్రీమన్నారాయణ,కోట శ్రీనివాసులు,గురుప్రసాద్, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలపై ప్రభుత్వం ఎస్మాను రద్దు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం.

## ప్రజా సంఘాల నేతలు.



మదనపల్లె జనవరి 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :రాష్ట్రం లో వైసిపి ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలపై ప్రయోగించిన ఎస్మా చట్టాన్ని, మున్సిపల్ కార్మికులపై నిర్బంధాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మదనపల్లె పట్టణం బెంగళూరు బస్టాండ్ నందు కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఎస్మా రద్దు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, ముఖ్యమంత్రి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాస్తారోకో సందర్భంగా బెంగళూరు బస్టాండ్ లో ట్రాఫిక్ స్తంభించింది. వన్ టౌన్ సీఐ మహమ్మద్ అలీ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ నియంత్రించేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, నాయకుల మధ్య వాగ్వివాదం జరిగింది. గంటకు పైగా జరిగిన రాస్తారోకో కార్యక్రమం సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులను ప్రభుత్వం అరెస్టులు చేయించి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధిస్తున్నదని, కార్మికుల ప్రజాతంత్ర హక్కులను హరిస్తున్నదని నిరంకుశ చట్టాలు, నిర్బంధాలు ఆపకపోతే జగన్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్మికులను భయపెట్టి ,వేధించి, నిర్బంధ చర్యలకు పూనుకున్న ఏ ప్రభుత్వం, పాలకులు బతికి బట్ట కట్టలేదన్న వాస్తవాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గ్రహించాలని అన్నారు. సిఐటియు జిల్లా కోశాధికారి టి.హరిశర్మ మాట్లాడుతూ అంగన్వాడీలు గత 29 రోజులుగా శాంతి యుతంగా సమ్మె చేస్తున్నా జగన్మోహన్ రెడ్డి మొండి వైఖరి వీడకపోవడం దారుణమన్నారు. నిర్బంధాలకు, అరెస్టులకు, కేసులకు అంగన్‌వాడీలు భయపడే వారు కాదని, ఇటువంటి ప్రభుత్వాలను అనేకం చూశారని వివరించారు. చేనేత ఐక్యవేదిక నాయకులు నాగరాజు మాట్లాడుతూ అంగన్వాడీలకు గౌరవ వేతనం కాకుండా కనీస వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రభాకర్ రెడ్డి, నారాయణ, ఆశా కార్యకర్తల యూనియన్ నాయకులు సవిత, విఓఏ సంఘం నాయకులు సుమతి, విశ్వనాథ్, చేనేత కార్మిక సంఘం నాయకులు నాగేంద్ర ప్రసాద్, భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు చిన్నికృష్ణ, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు రెడ్డిప్రసాద్, చాంద్ బాషా, టాక్సీ డ్రైవర్స్ యూనియన్ నాయకులు అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వీరప్ప, ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్, విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులు రాజశేఖర, రైతు సంఘం నాయకులు చలపతి, అంగన్వాడీ యూనియన్ నాయకులు భాగ్యమ్మ, లక్ష్మీదేవి, అనసూయమ్మ లు పాల్గొన్నారు.

# జగన్ ప్రజాసంకల్పయాత్ర నేటికీ ఐదేళ్లు పూర్తి...

## రాయచోటి వై సిపి కార్యాలయంలో ఘనంగా వేడుకలు



అన్నమయ్య జనవరి 9 (తరణం బ్యూరో) వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర పూర్తయి నేటికి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా రాయచోటి వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగావేడుకలు నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కటింగ్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఈ సంధర్భంగా సీఎం జగన్ కు వైఎస్ఆర్ సిపి శ్రేణులు శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్,మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హారూన్, ఆసీఫ్ అలీ ఖాన్, ఫయాజ్ మహమ్మద్, బిసి సెల్ విజయ భాస్కర్,గౌస్ ఖాన్, కొలిమి ఛాన్ బాషా, రియాజ్,అల్తాఫ్, సుగవాసి శ్యామ్, జానం రవీంద్ర యాదవ్,అన్నా సలీం,వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, నేలపాటి వెంకటేష్, ముదిరాజ్ యువసేన జిల్లా అధ్యక్షుడు విక్కీ దేవేంద్ర, మూసా, కో ఆప్షన్ అయ్యవారు రెడ్డి, ఆసీఫ్ అలీఖాన్,హజరత్ ఖాదర్ వలీ, సంజీవయ్య, జావీద్,అమీర్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రగతి,సంక్షేమానికి ప్రజా సంకల్ప యాత్ర ఓ మేలిమలుపు:ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి రాష్ట్ర ప్రగతి, ప్రజా సంక్షేమాన్ని ఓ మేలిమలుపు తిప్పిన ప్రజా సంకల్పయాత్ర లాంటి చారిత్రక ఘట్టంలో మనమంతా భాగస్వామ్యులు అయినందుకు గర్వపడు చున్నామని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు .నిరాశ, నిస్పృహలకు లోనై ఆందోళన చెందుచున్న రాష్ట్ర ప్రజలకు నేనున్నాను అంటూ ధైర్యం చెప్పి జనంతో కలసి అడుగులు వేసిన జగన్ ప్రజా సంకల్ప యాత్రకు ఐదేళ్లు పూర్తయ్యాయ న్నారు.3648 కిలోమీటర్ల మేర చేసిన పాదయాత్ర ఇచ్చాపురం లో ముగిసిందన్నారు. ముఖ్యమంత్రి గా వైఎస్ జగన్ సాగిస్తున్న పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. పాదయాత్రలో తెలుసుకున్న ప్రజల కష్టాలు, వారి కన్నీళ్లను, కుంటుబడిన అభివృద్ధిని కళ్లారా చూసి విన్న ముఖ్యమంత్రి నేడు అనేక సంక్షేమ పథకాలుతో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంలో భాగమయ్యారన్నారు. అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి రాజకీయాలు వదిలిపెట్టి ప్రజలకిచ్చిన హామీలను కులం, మతం, ప్రాంతం, పార్టీలను చూడకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ మహానేత వైఎస్ఆర్ తనయుడిగా ముందుకు సాగుచున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ, వార్డ్ సచివాలయ వ్యవస్థ, రాష్ట్ర సంక్షేమాన్ని క్షేత్ర స్థాయికి తీసుకెళ్లడం లో విజయం సాధించారన్నారు. రాష్ట్ర ఖజానా నుంచి రూ 2.50 లక్షల కోట్ల రూపాయలను ప్రజల దగ్గరికి నేరుగా చేర్చిన నాయకుడిగా ప్రజల గుండెల్లో నిలిచారన్నారు.

# అంగన్వాడివర్కర్ల సమ్మెపై అధికారులతో చర్చించిన జాయింట్ కలెక్టర్



అన్నమయ్య జనవరి 9 (తరణం బ్యూరో)ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మంగళవారం కలెక్టర్ కార్యాలయము నందు జిల్లా జాయింట్ కలెక్టర్ గారు మరియు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ %ఉ% సాధికారత శాఖ యందలి అంగన్వాడి వర్కర్లు మరియు హేల్పెర్లు తేది: 12.డిసెంబర్2023 నుండి చేస్తున్న సమ్మె కు సంబంధించి జిల్లాలోని అందరి సిడిపిఓలతో జిల్లా జాయింట్ కలెక్టర్ గారు సమీక్ష నిర్వహించడమైనది. ముఖ్యముగా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 12..డిసెంబర్ 2023 నుండి సమ్మె చేస్తున్న అంగన్వాడి వర్కర్లు మరియు హేల్పెర్లకు ఈ రోజు అనగా 09.జనవరి.2024 వరకు విధులలో చేరని అంగన్వాడి వర్కర్లు మరియు హేల్పెర్లకు సంబందిత సిడిపిఓ ఓలు వెంటనే వారిని ఎందుకు విధుల నుండి వారు నిర్వహించవలసిన విధులకు గైర్హాజరు అయినారో ప్రభుత్వం పొందుపరిచినటువంటి విధులను, బాధ్యతలను విస్మరించి వారు విధులకు హాజరు కాకుండా ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించకుండా ఉన్నందున, అంగన్వాడి వర్కర్లు మరియు హేల్పెర్లను ఉద్యోగము నుండి ఎందుకు తొలగించకూడదో సంజాయిషీ కోరుతూ తదుపరి శాఖా పరమైన చర్యలు తీసుకొనబడునని తాకీదు జారి చేయవలసినదిగా సంబందిత సి డి పి ఓలను ఆదేశించారు. మరియు గర్బవతులకు,బాలింతలకు మరియు 6 నెలల నుండి 3 సంవత్సరముల వరకు న్యూట్రిషన్ కిట్స్ %ఉ%టీ హెచ్ ఆర్ కిట్స్ సకాలములో లబ్దిదారులకు అందచేయడములో ఎలాంటి జాప్యము జరుగకుండా చూడాలని ఆదేశాలు ఇవ్వడమైనది. ఈ సమీక్షా సమావేశం లో ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జాయింట్ కలెక్టర్ , శ్రీమతి. డి.శశికళ జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ %ఉ% సాధికారత ఇంచార్జ్ అధికారిని మరియు జిల్లా లోని అందరు సి.డి.పి.ఓ.లు పాల్గొన్నారు.

# గండి క్షేత్రం పాలక మండలి పదవీ వీడ్కోలు సమావేశం

**-ఛైర్మెన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్**
**-అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి**



చక్రాయిపేట జనవరి 09(తరణం విలేకరి) గండి క్షేత్రం పాలక మండలి పదవీ కాలము గడువు పూర్తయిన సందర్భంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశామని ఛైర్మెన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్ అన్నారు . సభ్యులు ఈశ్వర రెడ్డి, రామాంజుల రెడ్డి, మునెమ్మ, శోభ, రెడ్డయ్య,ఆలయ ప్రధాన అర్చకులు , ఎక్స్అఫిషియో మెంబర్ కేసరి స్వామి లో ను ఘనంగా సన్మానించారు. వక్తలు వారి వారి అనుభవాలను విశదీకరించారు.ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో ఛైర్మెన్ పాలక మండలి సభ్యుల సహాయ సహకారాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి, ముఖ్య అర్చకులు రాజ గోపాలాచార్యులు పాల్గొన్నారు.

# అతికారి దినేష్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**వీరబల్లి, సుండుపల్లి మండలాలలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన అతికారి**
**విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి**
**జనసేన పార్టీ నాయకులు అతికారి దినేష్**



వీరబల్లి .జనవరి. 9 (తరణం బ్యూరో)సంక్రాంతి సంబరాలు ప్రతి కుటుంబంలో సంతోషాలు నింపాలని రాజంపేట జనసేన సమన్వయ కర్త అతికారి దినేష్ అన్నారు. మంగళవారం ఆయన సుండుపల్లి, వీరబల్లి మండలాలో ఆయన క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముందస్తు సంబరాలను దృష్టిలో ఉంచుకొని ముగ్గుల పోటీలు, యువతకు స్పూర్తిగా క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. సుండుపల్లి, వీరబల్లి మండలాలలో సుమారు 25 జట్లు పోటీలో పాల్గొనడం జరుగుతుందన్నారు. గెలుపొందిన వారికి మొదట బహుమతిగా 30 వేల రూపాయలు, రెండవ బహుమతిగా 15 వేల రూపాయలు, అలాగే మాన్ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచిన వారి వెయ్యి రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రానున్న రోజులలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పేద, బడుగు, బలహీన వర్గాలను ఆదుకొనే దిశగా పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. నేటి ప్రభుత్వం కేవలం తూతు మంత్రంగా ఆడుదాం ఆంధ్రా అంటూ బూటకపు క్రీడలు ఆడి%శీ%చడం హాస్యాస్పదం అన్నారు. పేద , బడుగు, బలహీన వర్గాల ప్రజలను అభ్యున్నతి కోసం ఆయన పాటు పడి ఉంటే ఇంకా బాగుండేదన్నారు. పెరిగిన నిత్యావసర సరుకులుతో ప్రజలు సంక్రాంతి పండగ అనేది అందని ద్రాక్షగా మారిందన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ధోరణితో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో అభివృద్ధి అనే మాటను మరిచి పోయారన్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనేవిధంగా వైకాపా ప్రభుత్వంవల్ల ఒరిగింది ఏమీ లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభ్యున్నతి కోసం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిత్యం పోరాడటం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రజల అభన్యత కోసం తనవంతు శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని నందలూరు, సిద్దవటం, ఒంటిమిట్ట, సుండుపల్లి, వీరబల్లి మండలాలలో క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా వివిధ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధ్యాపకుల సమస్యలపై యోగివేమన యూనివర్సిటీ ఉపకులపతికి వినతి



కడప, చిన్న చౌక్, జనవరి-09-(తరణం విలేఖరి)-దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోని అధ్యాపకుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం (జి.సి.టి.ఏ) అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, నీలయ్య యోగివేమన యూనివర్సిటీ కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ ఆచార్య రఘుబాబుకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కార్యదర్శి నీలయ్య మాట్లాడుతూ ప్రతి మూడుసంవత్సరాలకు ఒకసారి అధ్యాపకుల మూల్యాంకన వేతనాలను పెంచవలసి ఉన్నప్పటికీ నేటివరకు దాదాపు ఆరు సంవత్సరాలనుండి ఎటువంటి పెంపుదలకు నోచుకోలేదని అన్నారు. అంతేకాకుండా జిల్లాఅధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సైన్స్ విద్యార్థులకు నిర్వహించే ప్రయోగ పరీక్షలను ఎక్స్టర్నల్ ఎవల్యుయేటర్ పర్యవేక్షణలో నిర్వహించాలని అన్నారు. అంతేకాకుండా విద్యార్థుల మరియు అధ్యాపకుల పనిఒత్తిడి దృష్టిలో ఉంచుకొని సంక్రాంతి సెలవులను ఈనెల 13 నుంచి 21 వరకు పొడిగించాలని అన్నారు. జి.సి.టి.ఎ జోనల్ అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కడపనగరంలోని స్వయం ప్రతిపత్తి కళాశాలలోపనిచేసే అధ్యాపకులకు యూనివర్సిటీ పరీక్షపత్రాల మూల్యాంకనంలో అవకాశంకల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థికకార్యదర్శి రామకృష్ణ పాల్గొనడం జరిగింది.

# ఉద్యోగ, కార్మికులు ఎస్మా..... జస్మాలకు... జాంతానై

**-జగన్మోహన్ రెడ్డి తనరాజకీయ గొయ్యిని తానే త్రవ్వుకునే ప్రక్రియకి ఒకఉదాహరణ అంగన్వాడీసమ్మె నిషేధంచర్య.**
**-ఎ పి సర్కారు అప్రజాస్వామ్య చర్యను త్రిప్పికొడదాం.**
**-కడప కలెక్టర్ కార్యాలయంవద్ద అంగన్వాడీల రిలేదీక్షలు ప్రారంభించిన ఎ పి అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య.**



కడప, చిన్న చౌక్, జనవరి-09-(తరణం విలేఖరి)-ఆంధ్రప్రదేశ్ లో లక్షలమంది అంగన్వాడీలు, మున్సిపల్ వర్కర్లు, సర్వశిక్ష అభియాన్, ఆశా, మధ్యాహ్న భోజనకార్మికులు సమ్మెను రోజురోజుకు ఉధృతం చేస్తుంటే జగన్ సర్కారు పరిష్కరించాల్సిందిపోయి అత్యవసరసేవల చట్టంక్రింద సమ్మెను ఎస్మాపేరుతో నిషేధించిందని ఇది ప్రభుత్వ నిరంకుశ విధానాన్ని చాటిచెబుతుందిని వారి సమస్యలు పరిష్కరించేదిశగా ఆలోచన చేయాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు జి.ఈశ్వరయ్య హితవు పలికారు.మంగళవారం స్థానిక కడప కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడీల ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ వారి సమస్యల పరిష్కారంచేపట్టే బాధ్యతనువదిలేసి రాజకీయ నిషేధఅస్త్రం ప్రయోగించిందని,ఈ అప్రజాస్వామిక విధానాన్ని ముక్తకంఠంతో ప్రతిఒక్కరు ఖండించాలన్నారు. కార్మికవర్గం ఆర్థిక సమ్మెలుగా ప్రారంభించిన ప్రతిసందర్భాల్లో రాజకీయ పోరాటాలుగా మారతాయని కార్మికోద్యమ గతచరిత్ర రుజువు చేసిందని గుర్తుచేశారు. చర్చల పేరిట కాలయాపన చేయకుండా చిత్తశుద్ధితో ఆలోచన చేయాలన్నారు. ప్రభుత్వాలు అనుసరించే కార్మికవ్యతిరేక విధానాల్ని బట్టబయలు చేయడానికి ఆయా సమ్మెలసందర్భంగా శ్రామికవర్గసంస్థలు ప్రయత్నం చేస్థాయన్నారు. కానీ అట్టిసందర్భాల్లో సగటు కార్మికవర్గ మనోభావాలు అందుకు సహకరించవని, అదిసహజంగానే నిరంకుశ సర్కార్లకు ఉపకరిస్తాయని అన్నారు. తమనిరంకుశ విధానాలను బట్టబయలు చేయనివ్వనిరీతిలో, అంటే ఇలాంటిసమ్మెలు రాజకీయరూపం ధరించకూడని పరిధిలోజరిగితే వాటికి ఇబ్బందిలేదన్నారు. అంతవరకూ పర్వాలేదని,కానీ అదే నియంతృత్వ సర్కార్లు తమనిరంకుశ విధానాల కొనసాగింపుగా అనివార్యంగా మితిమీరిన చర్యల్నిచేపట్టి కార్మికవర్గాన్ని రాజకీయ మార్గం పట్టిస్తుంటాయి. నేడు జగన్ సర్కారు చేపట్టిన సమ్మె నిషేధచర్య అలాంటిదే అన్నారు . ప్రభుత్వవ్యతిరేక రాజకీయనినాదం జోడిస్తూ సమ్మెను సాగించటానికి మానసికంగా సిద్ధపడలేని సగటు కార్మికవర్గాన్నికూడా అనివార్యంగా ఈ తరహా నిషేధచర్యలు అటువైపుకు నెడతాయని చరిత్ర నిరూపించిందన్నారు. జగన్ సర్కారు సరిగ్గా అలాంటిచర్యను చేపట్టింది. అదే అంగన్వాడీ సమ్మె నిషేధ ఉత్తర్వుకావడం విశేషం! రాష్ట్రప్రభుత్వం చర్చలద్వారా సమ్మెనివారణకు చర్యలుతీసుకోకుండా వత్తిడితెచ్చి, ఒప్పించి ఏదో సాధించుకునే దశ నుండి దాన్ని రాజకీయంగా దెబ్బతీసి లొంగదీసుకొవాలనే దశలోకి ఇప్పుడు సమ్మె ప్రవేశించిందని,దీనికి రాష్ట్రప్రభుత్వ సమ్మె నిషేధఉత్తర్వు కారణమైనదని తెలిపారు.ఈ అంగన్వాడీ సమ్మెకు నేతృత్వం వహిస్తోన్న జె ఎ సి ఇంతవరకూ స్థూలంగా సమ్మెను విజయపథంలో నడిపిస్తోంది. అది మంచి పరిణామం. అదే సమయంలో రాష్ట్రప్రభుత్వం సృష్టించిన తాజా నూతన ప్రతికూల భౌతిక పరిస్థితుల్నికూడా అధిగమించడానికి ఇప్పుడు సరికొత్త ఉద్యమ రూపాల్ని చేపట్టాల్సిన అవసరం వుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ విధానంలో భాగంగా నిర్బంధ విధానాన్ని తీవ్రతరంచేసే అవకాశం లేకపోలేదని,ఎస్మా చట్టం ప్రయోగించి ఆందోళనలు,నిరసనలను ధర్నాశిబిరాల్ని పోలీసులద్వారా భగ్నంచేసే అవకాశంకూడా ఉందని అన్నారు.ఈ కొత్త రాజకీయ దాడి ని ఎదుర్కోవడానికి అంగన్వాడీ సమ్మెను మరింత విస్తృత, విశాల రాజకీయ పోరాటం గా మార్చాల్సి వుంటుందని,రాష్ట్రప్రభుత్వ నిరంకుశ మరియు నిర్బంధవిధానాల్ని వ్యతిరేకించే ప్రజాతంత, రాజకీయ వర్గాలనుండి అండదండల్ని పొందడానికి ప్రత్యేక ప్రయత్నం చేయాల్సిన అవసరం కూడా లేకపోలేదని తెలిపారు. రాష్ట్ర ట్రేడ్ యూనియన్ల సహకారాన్ని తీసుకొని రాష్ట్ర ప్రతిపక్షాల, ప్రజాతంత్రశక్తుల మద్దతుకూడగట్టి రాష్ట్ర బంద్ వంటి రాజకీయ పోరాట రూపాలగూర్చి జె ఎ సి సమాలోచన చేయాల్సి వుంటుందేమోని అన్నారు. తమ మహిళా శ్రామికవర్గంపట్ల పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం ప్రయోగించినట్లు నిషేదాస్త్రం ప్రయోగించిన నేపధ్యంలో ఈ కొత్త రాజకీయపరిస్థితి ఏర్పడిందని,ఈ దృష్టికోణంలో జె ఎ సి సమాలోచన చేస్తుందని ఆశించుదామని తెలియజేశారు. అంగన్వాడీ శ్రామికవర్గానికి చరిత్రఉందని, లక్షమంది మహిళా శ్రామికురాళ్లు గత 28 రోజులుగా రాజకీయ వత్తిళ్ళకి తలవంచకుండా దృఢంగా సమ్మెబాటలో నడుస్తున్నారని, ఈ రాజకీయదాడిని త్రిప్పికొట్టి విజయం సాధించి తీరతారని ఆన్నారు. డిమాండ్లు సాధించుకొని కేవలం ఆర్థిక విజయాన్ని మాత్రమే సాధించే అవకాశంతో పరిమితం కాకుండా, ఎస్మాచట్టాన్ని చిత్తుచేసి స్ఫూర్తిదాయకమైన రాజకీయవిజయాన్ని సైతం సాధించే అవకాశాన్ని ఎ పి అంగన్వాడీ శ్రామికవర్గానికి చరిత్ర ఇస్తుందేమో! తద్వారా నిరంకుశ సర్కార్ కి రాజకీయ గుణపాఠంచెప్పే చరిత్రని స్వంతం చేసుకుని ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ సెక్రటరీ బాదుల్లా, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి ఓబులేసు మొదలగువారు పాల్గొన్నారు.

# నెల్లూరు నుండి ఇచ్ఛాపురం పాదయాత్ర అశోక్ బృందానికి స్వాగతం పలికిన బుద్ధ నాగ జగదీష్



(అనకాపల్లి.జనవరి09, తరణం ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయపతాకం ఎగరవేయాలని నెల్లూరు జిల్లాకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంక్షేమ శాఖ అధ్యక్షులు అశోక్ ఆధ్వర్యంలో నెల్లూరు నుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేస్తున్న సందర్భంగా పట్టణానికి చేరుకున్న అశోక్,సిహెచ్ మహేంద్ర వంశీ జాషువా పి మహేంద్ర మంగళవారం తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయం చేరుకున్న వారిని మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అశోక్ బృందానికి స్వాగతం పలికి వారి చేస్తున్న పాదయాత్రకు సంఘీభావం తెలియజేసి అశోక్ ను పూలమాలవేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ అశోక్ ఆశయం సిద్ధించాలని సైకో పాలన పోవాలని సైకిల్ రావాలని జగన్ రెడ్డి అరాచక పాలన నుండి విముక్తి ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు నాయకత్వంలో వస్తుందని ప్రజలందరికీ మంచి జరుగుతుందని అశోక్ తలపెట్టిన పాదయాత్ర దిగ్విజయంగా కోరుకుంటూ ముందుకు సాగాలని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సాలాపు నాయుడు డివివి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.